పీడీఎస్ బియ్యం పట్టివేత.. ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల


అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జూకల్ గ్రామ శివారులో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా ట్రాలీ వాహనం లో తెల్లని సంచులతో పీడీఎస్ బియ్యం లోడ్ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులను పట్టుకుని విచారించారు. కట్ల శ్రీనివాస్, మిడిమిళ్ళ దేవేందర్‌గా తెలుపగా 40 క్వింటాల పీడీఎస్ బియ్యం స్వాధీనపరచుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్ లాల్ సింగ్, లింగన్న పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శనివారం 13 మే 2023

చర్చలకు పిలిచి డిమాండ్లు నెరవేర్చాలని బైక్ ర్యాలీ

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్చలు పిలిచి డిమాండ్లను నెరవేర్చాలని జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరిస్తూ తక్షణమే జీఓ జారి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పెంట రఘు అన్నారు. పంచాయతీ కార్యదర్శుల నిరవధిక శాంతియుత సమ్మె శుక్రవారం 15వ రోజు కొనసాగింది. కలెక్టర్ కార్యాలయం నుంచి గట్టమ్మ దేవాలయం వరకు పంచాయతీ కార్యదర్శులు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం గట్టమ్మ తల్లిని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లావ్యాప్తంగా ఔట్సోర్సింగ్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 143 మంది పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

నేటికీ ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

- ప్రారంభమైన వాటిల్లో అరకొర కొనుగోళ్లే..
- వర్షాలతో అవస్థలు పడుతున్న రైతులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వర్షాలు.. వడగండ్లతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ఇప్పటికీ హన్మకొండ జిల్లాలో కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. 164 కొనుగోలు కేంద్రాలను తెరిచి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రతిపాదించినా 131 కేంద్రాలను మాత్రమే తెరిచారు. ఇందులో 112 కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. 52 కేంద్రాలను నేటికీ తెరవలేదు. ఇందులో ఐకేపీకి చెందినవి 42, పీఏసీఎస్‌లకు సంబంధించినవి 70 ఉన్నాయి.

ఐకేపీ కేంద్రాల్లో 9,844 మెట్రిక్ టన్నులు, పీఏసీఎస్‌లలో 22,496 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మొత్తంగా 31వేల873 మెట్రిక్ టన్నులను మాత్రమే కొనుగోలు చేశారు. ఇందులో 31వేల 873 మెట్రిక్ టన్నులను మిల్లులకు రవాణా చేశారు. 467 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించాల్సి ఉంది. 5907మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.66.56 కోట్లు చెల్లించాల్సి ఉండగా, 2,870మంది రైతులకు ఇంకా రూ.36.44 కోట్లను చెల్లించాల్సి వుంది. ఈ రైతులంతా డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు ధాన్యం కాంటాలు కాని రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.



వర్షాలకు తడుస్తుండటంతో ఆరబెట్టడం.. మళ్లీ తడవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు.హన్మకొండ జిల్లాలో సివిల్‌సప్లయిస్ అధికారులు ప్రతిపాదించిన 164 కొనుగోలు కేంద్రాలకుగాను 131 కేంద్రాలను మాత్రమే తెరిచారు. 112 కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఒకవైపు అకాల వర్షాలు, వడగండ్ల వానలతో తీవ్రంగా నష్టపోయిన రైతులు అధికారులు, మిలర్ల చేష్టలతో తీవ్ర ఆగ్రహంతో వున్నారు. త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం, ధాన్యం తూకంలో తరుగు పేరిట 2-3 కిలోలు తీసేయడం, రవాణాలో జాప్యం చేస్తుండటం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ధర్మసాగర్ మండలంలో పీఏసీఎస్, ఐకెపి రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా, ఆ కేంద్రాలకు మిల్లులను కేటాయించడంలో తీవ్ర జాప్యం చేశారు. దీంతో రైతులు తీసుకొచ్చిన ధాన్యం కేంద్రాల్లో తడిసి కొట్టుకుపోయిన పరిస్థితి ఉంది. హన్మకొండ జిల్లాలో ఇప్పటి వరకు 112 కేంద్రాల్లో 5వేల 907మంది రైతుల నుంచి 32 వేల 341 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. సివిల్ సప్లయిస్ అధికారులు నిర్ణయించిన లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ఐకెపి, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో వారం, పది రోజులుగా ధాన్యాన్ని తీసుకొచ్చి ఆరబెట్టినా కొనుగోళ్లు జరగడం లేదు.

సగం మందికే చెల్లింపులు

ధాన్యం కొనుగోలు చేసినా రైతులకు వెంటనే చెల్లింపులు జరగడం లేదు. జిల్లాలో మే 11వ తేదీ వరకు 5907 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.66.56 కోట్లు చెల్లించాల్సి ఉంది. కంప్యూటరీకరణ ద్వారా 4,103 మంది రైతులకు సంబంధించి రూ.40.17 కోట్ల చెల్లింపులకు మాత్రమే చేయగలిగారు. మొత్తంగా చూస్తే 3,037 మంది రైతులకు కేవలం రూ.30.12 కోట్లను మాత్రమే చెల్లించారు. రూ.36.44 కోట్లను 2,870 మంది రైతులకు ఇంకా చెల్లించాల్సి వుంది.



ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

రైతుల నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు సూచించారు. శుక్రవారం మండలకేంద్రంతోపాటు ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. గత సంవత్సరం మండలంలోని కొనుగోలు కేంద్రాల ద్వారా 11వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ధాన్యం అధికంగా వస్తుందని, 50శాతం కంటే అధికంగా ఇంకా కోతలు జరగలేదని రైతులు, అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన రైతుల నుంచి వివరాలు త్వరితగతిన ఓపిఎంఎస్ ఆప్‌లో నమోదు చేసి సకాలంలో రైతులకు చెల్లింపులు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సికి సంబంధించిన బోర్డు వంగిపోవడం చూసి వెంటనే సవరించాలన్నారు. ఔషధ గిడ్డంగిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని పాము కాటు సంబంధిత వ్యాక్సీన్ మం దుల స్టాక్ వివరాలు తెలుసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలంలో పాము కాటు సంఘటనలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున అవసరమైన చికిత్స వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకొని సకాలంలో చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రి ప్రహరీ కూలిపోతున్నందున నూతనంగా నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని వైద్యులు కోరగా రూ.25 లక్షలు మంజూరు చేస్తూ పనులు వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. హాస్పిటల్ ఆవరణలో పిచ్చి మొక్కలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలోని వివిధ ఉద్యోగాలను స్వయంగా పరిశీలించి ఓపి వివరాలు మందుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన యోగా సెంటర్ వైద్యుల క్వార్టర్స్ భవనాలను పరిశీలించి నాణ్యత లోపాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత లోపాలు సవరించిన తర్వాతనే బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సబ్ సెంటర్ వైద్యులు అందిస్తున్న సేవలు యోగ ప్రాణాయామం టీబి కేసులో వివిధ అంశాలపై చర్చించారు. టీబీ పేషెంట్లతో వారానికి ఒకసారి వారు మందులు వాడుతున్నారు లేదో వారి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ చేసి తెలుసుకోవాలని తద్వారా ఆ పేషెంట్లకు నమ్మకం పెరిగి సానుకూలమైన స్పందన వస్తుందని తెలిపారు. అనంతరం నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఓ మద్దిలేటి, ప్రత్యేక అధికారి సునీత, తహసీల్దార్ సమ్మయ్య, డీఎంహెచ్ఓ శ్రీరాం, జెడ్పిటిసి సదయ్య, పాఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, మెడికల్ ఆఫీసర్ లు నాగరాణి, నవత,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కషి చేయాలి

- తహసిల్దార్ ఇక్బాల్‌కు వీఆర్ఏల సంఘం వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి



తమ సమస్యల పరిష్కారానికి కషి చేయాలని వీఆర్ఏల సంఘం నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇక్బాల్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంలో కాలయాపన జరుగుతుందని కావున రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 12 నుండి శాంతియుతంగా నిరవధిక దీక్షలకు సిద్ధపడుతున్నామన్నారు. కావున మా సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు మల్యాల రాజు, కలవల శ్రీనివాస్, పొన్నగంటి మోహన్ బాబు, పసరగొండ శ్రీహరి, సురువు మొగిలి, నక్క రమేష్, కష్ణవేణి, స్వప్న , స్వరూప సాయిలు తదితరులున్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారి పి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారి పి వెంకటేశ్వర్లు అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంగపేట లో బైపిసి గ్రూప్ విద్యార్థిని బండారి మరియ 1000 కి 982 మార్కులు సాధించి ములుగు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానములో నిలిచిందని,శుక్రవారం ములుగు జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రధానాచార్యుల సమావేశంలో బండారి మరియను సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, నాణ్యమైన విద్యను బోధిస్తారని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ మీకు సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి, నాణ్యమైన పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరినారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తో పాటు ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య,ఎంపి భగవద్గీత,ఎల్ చందర్, కే విజయ్ కుమార్, అధ్యాపకులు జి కిషన్,ఎండి రహీం, సమ్మయ్య కార్యాలయ సిబ్బంది సమ్మయ్య శశిల్, విజయ పాల్గొన్నారు.

భూసార పరీక్షలు ఏవీ ?

- మండలంలో మూడేండ్లుగా అంతంతే...

నవతెలంగాణ-మల్హర్‌రావు

సాగులో ఎరువుల వినియోగం తగ్గించడంతో పాటు పంట దిగుబడి పెంచడంలో భూసార పరీక్షలే కీలకం. అయితే జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో ఈ పరీక్షలు ఆటకెక్కాయి. నేల సారవంతంపై అవగాహన లేక రైతులు ఇష్టానుసారంగా ఎరువులు వినియోగిస్తున్నారు. దీంతో పెట్టుబడి పెరగడంతోపాటు పోషకాలు తగు రీతిలో అందక భూమి నిస్సారమైపోతుంది. రైతులు సాగులో పంట దిగుబడి పెరగాలనే ఆశతో నత్రజని, భాస్వరం, పోటాష్ ఎరువులకె ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.దీంతో నెలల్లో క్రమంగా సమతుల్యత లోపిస్తోంది. ఈ మూడే కాకుండా 16 రకాల సూక్ష్మ దాతు పోషకాలు ఉంటేనే మొక్కల ఎదుగుదలకు అనువుగా ఉంటుంది. ఇందులో జింక్,బోరాన్, మాంగనిస్, ఐరన్, పాస్ఫరస్, పొటాషియం, నైట్రోజన్, కాల్షియం, కాపర్, సల్ఫర్, మెగ్నీషియం, క్లోరిన్, కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్ వంటివి ఉన్నాయి. అన్ని నెలల్లో ఇవి సమానంగా ఉన్నందున వీటి నిర్ధారణకు భూసార పరీక్షలు తప్పనిసరి.గతంలో ప్రభుత్వం ఏటా నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో పదేకరాలకు ఒక మట్టి నమూనా, వర్షాధారిత 25 ఎకరాలకు ఒక మట్టి నమూనా సేకరించి పరీక్షలు చేసి



రైతులకు నేల పరిస్థితులపై అవగాహన కల్పించేది. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి కానరావడం లేదు.

మల్హర్‌రావు మండలంలో కొయ్యుర్, రుద్రారం, తాడిచెర్ల, పెద్దతూండ్ల మొత్తం నాలుగు క్లస్టర్లు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 20వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. దాదాపు 9,157వేల మంది రైతులున్నారు. ఏటా వర్షాకాలం, యాసంగి సీజన్లో వరి, పత్తి,మిర్చి,మొక్కజొన్న తదితర పంటలు సాగుచేస్తున్నారు. అయితే భూసార పరీక్షలపై అవగాహన లేకపోవడంతో ఎరువులు ఎంత మోతాదులో వినియోగించాలనే విషయం తెలియక రైతులు నష్టపోతున్నారు. 2020 వరకు వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని మట్టి నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపించి రైతులు ఏ పంటలు వేసుకోవాలో ఎంత మోతాదులో ఎరువులు వాడాలో సూచించేవారు. మూడేళ్లుగా రైతులే నేరుగా ప్రయోగశాలకు మట్టి నమూనాలు తీసుకరావాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అవగాహన లోపంతో రైతులు ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ప్రభుత్వం రైతువేదికలు నిర్మించి భూసార. పరీక్షల కిట్‌లు అందించినా..మూడేళ్లుగా రసాయనా సరఫరా నిలిచిపోయింది. దీంతో రైతు వేదికల్లో మట్టి పరీక్షలు పూర్తిగా నిలిచిపోయాయి.

కేసీఆర్ పాలనను దేశం కోరుతోంది

- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-దుగ్గొండి

తెలంగాణలోని కేసీఆర్ పాలనను దేశం కోరుకుంటున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చలపర్తి గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా గిర్ని బావి నుండి దుగ్గొండి గ్రామం వరకు రూ.15 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బీటీ డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.8కోట్లతో చలపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన పదివేల మెట్రిక్ టన్నుల గోదామును ప్రారంభించారు. అనంతరం అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు, నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో 36 లక్షల మెట్రిక్ తన్నుల సామర్థ్యం గల



గోదాములు ఉండగా, 9 సంవత్సరాల్లో 74 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంకు పెంచామన్నారు. తెలంగాణ రైతుబంధు పథకం ఎక్కడా లేదన్నారు. రైతు బంధు, రైతు బీమా పథకాల గొప్పదనం ఐక్యరాజ్య సమితిలో మారుమోగిందన్నారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర నిధులతో రూ. 10,000 నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. రూ. 65 వేల కోట్ల రైతుబంధుకు, రూ 5వేల కోట్లు రైతు బీమాకు, రూ. 10వేల కోట్లు మ క్కలు కొనుగోలు కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇలా రైతుల కోసం ఖర్చు పెట్టలేదు అన్నారు. అందు కోసమే దేశం కెసిఆర్ పాలనను కోరుకుంటున్నదని అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మారుమూల గ్రామానికి సాగు, తాగునీరు అందుతుందన్నారు. పంట నష్టపరిహారం కింద ఈ నియోజకవర్గానికి రూ. 40 కోట్లు మంజూరు చేసామన్నారు. తెలంగాణలోని పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. జిల్లాలోనే అత్యంత ఎక్కువగా ఈ నియోజకవర్గానికి పెద్ది రూ.70కోట్లతో రోడ్లను మంజూరు చేయించుకున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం సహాయం అందించడంలో ముందు ఉంటుందన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించిన రూ.37కోట్ల50లక్షల నష్టపరిహారం చెక్కును ప్రదర్శించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, శ్రీ వాత్స, జె డి ఏ అగ్రికల్చర్ ఉషాదయాల్, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, రైతు మండల కోఆర్డినేటర్ తోకల నరసింహారెడ్డి, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు ,రైతులు పాల్గొన్నారు.

వీవోఏల వినూత్న నిరసన

నవతెలంగాణ-గార్ల



వీవోఏల కు ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారిని సీసీలుగా గుర్తించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వీవోఏల సమస్యల పరిష్కారానికి కషి చేయాలని డిమాండ్ చేస్తూ వివోఏల రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) అధ్వర్యంలో పాడి ఆవులకు వినతి పత్రాలు అందించి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల సంఘాలలో వెట్టి చాకిరీ చేస్తున్న వివోఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని నాలుగు వారాలపాటు సమ్మె చేస్తున్న నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం స్పందించి వివోఏల సమ్మెను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణ పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వినోద, నాయకులు,వివోఏలు అనిత, ఉమా, విజయ, వెంకటలక్ష్మి, స్వాతి, సునీత, జ్యోతి, కల్పనా, చంద్రకళ, లతా, ఫర్జానా, అరుణ, శ్రీజ, సరిత, విజయ్ కుమార్, సురేష్, మంగ్యా, వెంకటేష్, సైదులు, రమా, నిరోషా, సరోజ, శారద తదితరులు పాల్గొన్నారు.

పులగంధ దుంపకు... పువ్వు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు



పులగంధ దుంపకు పువ్వు పూసింది. ఈ వింతను చూడటానికి జనం ఎగబడిన సంఘటన మల్హర్‌రావు మండలంలోని వళ్ళెంకుంట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అయిత రాజు 2022 సంవత్సరం దీపావళి అక్టోబర్‌లో దాదాపు ఏడు నెలల క్రితం పెరటిలో ఉన్న పులగంధ చెట్టును నుంచి తవ్విన పులగంధ దుంపను శుక్రవారం కూర వండటానికి చూడగా వింతగా పువ్వు పూసినట్లుగా చెప్పాడు. పులగంధ దుంపకు పూవు పూయడం అనేది చాలా అరుదని, పువ్వు పూయడం చాలా వింతని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సైబర్ నేరగాడు అరెస్టు : డీఎస్పీ

నవతెలంగాణ - ములుగు

సైబర్ నేరగాడిని అరెస్టు చేసి అతని వద్ద రూ.70వేల నగదు స్వాధీన పర్చుకున్నట్లు ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ తెలిపారు. శుక్రవారం ములుగు పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ నలువాల రవీందర్ సైబర్‌నేరగాడిని అరెస్టు చూపి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన జాలా సాయిరామ్‌రెడ్డి 2022 సెప్టెంబర్ 19వ తేదిన ములుగు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి కాల్ చేశాడని తెలిపారు. తాను సీసీఎస్ ఎస్సైని అని, సదరు వ్యక్తిని నీవు షేర్ చాట్‌లో ఏ అమ్మాయిలకు మెస్సెజ్ చేస్తున్నావో డాటా ఉందని, నీ మీద కేస్ నమోదు చేస్తానంటూ బెదిరించాడని తెలిపారు. సైబర్ నేరగాడైన సాయిరామ్ మాటలు నమ్మిన బాధిత వ్యక్తి గూగూల్ పే ద్వారా రూ.71,300 సైబర్ నేరగాడికి పంపించాడని తెలిపారు. ఈ విషయంపై అనుమానం వచ్చిన బాధితుడు నాలుగు రోజుల అనంతరం అదే సెప్టెంబర్ 23వ తేదిన ములుగు పోలీస్స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. సైబర్ నేరగాడు అప్పటి నుండి తప్పించుకుంటూ తిరుగుతున్నాడని అన్నారు. శుక్రవారం ములుగు మండల పరిధిల ప్రాంతాల్లో అతని సిమ్ లోకేషన్ ఆధారంగా ట్రేస్ చేసి పట్టుకొని అరెస్టు చేసినట్లు డీఎస్పీ వివరించారు. సైబర్ నేరగాడి నుండి రూ.70వేల నగదును స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కాగా, సాయిరామ్‌రెడ్డిపై పలు పోలీస్టేషన్లలో ఇదివరకే కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. అమాయక ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా ఎంచుకొని ఇలాంటి అక్రమ మార్గం ఎంచుకున్నాడని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ మేకల రంజిత్‌కుమార్, ఎస్సై పవన్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సులు చేస్తున్న సేవలు ఎనలేనివి

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రతి ఆరోగ్య కేంద్రంలో నర్సులు చేస్తున్న సేవలు ఎనలేనివని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఐలి మారుతి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న 15మంది నర్సులను సన్మానించారు. వారికి చిరు కానుకలు, చీరలను అందించారు. కరోనా కష్టకాలంలో నర్సులు విపరీతంగా కష్టపడ్డారని గుర్తు చేశారు. పేద ప్రజలకు నిత్యం అందుబాటులో

సంతను ఎమ్మెల్యే గండ్ర ప్రారంభం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కూరగాయలు తెచ్చుకోవడం కోసం గ్రామాల నుండి పట్టణాలకు వెళ్ళేవారమని నేడు పట్టణాల నుండి గ్రామాలకు వస్తున్నాయన్నారు. ప్రతి శుక్రవారం వారాంతపు సంత ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ప్రతి గ్రామంలో ఇప్పటికే సంతలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సంతలో కుటుంబాలకు కావలసిన నిత్యావసర సరుకులతో పాటు వస్తువులు కూడా చౌక ధరలకు లభిస్తాయన్నారు.ప్రజలకు అందుబాటులో కూరగాయలు,వస్తువులు లభించడంతో వ్యయ ప్రయాసాలు తగ్గుతాయన్నారు.రాబోయే రోజుల్లో వారాంతపు సంత మరింత అభివద్ధి చెంది అన్ని రకాలుగా ప్రజలకు ఉపయోగ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు, జెడ్పిటిసి జోరుక సదయ్య, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు,ఎంపిటిసి వనిత పున్నం చందర్ రావు, ఉప సర్పంచ్ సరోజన బాపురావు,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసి లు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతి ప్రకారమే డబ్బులు చెల్లించాలి

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



పాత పద్ధతి ప్రకారం తునికాకు సేకరణ కూలీలకు డబ్బులు చెల్లించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాజెక్ట్ నగర్ మోట్లగూడెం గ్రామాలలో ఎమ్మెల్యే సీతక్క పర్యటించి తునికాకు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా అటవీ ప్రాంతంలో ఉండే ప్రజలు ఎండాకాలంలో తూనికాకు సేకరనే ప్రధాన జీవనాధారంగా జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఆన్‌లైన్ విధానం ద్వారా తుణికాకు సేకరణ డబ్బులు చెల్లిస్తాం అని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారని చెప్పారు. చాలా మందికి బ్యాంక్ అకౌంట్‌లు లేని పరిస్థితి ఉన్నదని, చాలా మందికి డబ్బులు పడని దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా పాత పద్ధతి ద్వారానే డబ్బులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ సర్పంచ్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

సీఎం కప్ విజయవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏటూరు నాగారం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో మే 15 నుండి 17 వరకు మండలస్థాయిల సీఎం కప్-2023 నిర్వహణలో మండల కమిటీ, వ్యాయామ ఉపాధ్యాయులకు క్రీడల విజయవంతానికి కషి చేయాలని దానికి సంబంధించిన పలు విషయాలపై విలువైన సూచనలు చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఏటూరునాగారం విద్యార్థి ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో 10/10 సాధించిన నేపథ్యంలో లవనీత్ కుమార్‌ను జిల్లా అదనపు కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. అదనపు కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో ఏటూరు నాగారం మండల ప్రత్యేక అధికారి ప్రసన్నారాణి, జిల్లా పరిషత్ కోఆప్షన్ నెంబర్ వలియాబి, ఎంపీపీ అంతటి విజయ, తహసిల్దార్ లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్‌కు క్రీడా ప్రాంగణాలు సిద్ధం


నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడల కోసం క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేస్తున్నట్లు గోవిందరావుపేట పంచాయతీ కార్యదర్శి శంకర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలకు తయారవుతున్న క్రీడా ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న 15 నుండి 36 సంవత్సరాల లోపు యువతకు ఈనెల 15 నుండి 17 వరకు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కబడ్డీ, కోకో అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ నాగ పద్మజ ఆదేశాల మేరకు నేటితో క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ అశోక్, ములుగు జిల్లా స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నర్సుల సేవలు అభినందనీయం

- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్

నవతెలంగాణ - ములుగు



దవాఖానకు వైద్య చికిత్స కోసం వచ్చే రోగులకు సేవలు అందించడంలో నర్సుల సేవలు అభినందనీయమని ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ములుగు ఏరియా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులను శాలువాలతో సత్కరించారు. ఆస్పత్రి సూపరింటెడెంట్ జగదీశ్వర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో తస్లీమా మాట్లాడారు. అనారోగ్యంతో వచ్చే రోగులను ఆప్యాయతగా పలకరిస్తూ ఓర్పుతో సేవలందిస్తున్న నర్సుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ నిత్యం వారికి అందుబాటులో ఉంటూ, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించే నర్సుల సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, కిసాన్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, నర్సులు, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్న రైతులు


నవతెలంగాణ-బయ్యారం



మండలంలో కేంద్రంలో కోదండరామస్వామి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే వాహనాన్ని రైతులు అడ్డుకు న్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో ధాన్యం పోసి 20 రోజులు అయిందని, అకాల వర్షాలకు అరిగోస పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం పేరుతో మొక్కజొన్న, వరి ధాన్యంను మార్క్ ఫెడ్ అధికారులు కొనుగోలు చేయడం లేదన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పట్టించుకోవట్లేద న్నారు. కొనుగోలు కేంద్రంలో మంచి నీరు కూడా లేదని, నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు ఆత్మీయ సమ్మేళనం ముఖ్యమా రైతుల గోడు పట్టదా అంటూ అక్కడికి వచ్చిన నేతల ముందు ప్రశ్నించారు. అనంతరం రైతులు ఎమ్మెల్యే ముందు తమ గోడును విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యేకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే రైతులకు న్యాయం చేస్తామని, ఆత్మీయ సమ్మేళనం అనంతరం మీ వద్దకు వస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా ఉంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు చుట్టు పక్కల రైతులు లక్ష్మి, మల్సూరు, నారాయణ రెడ్డి, పోలవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ





సూరారం సబ్ సెంటర్ పరిధిలో డ్రై డే కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం సబ్ సెంటర్ పరిధిలో శుక్ర వారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రోడ్లకు ఇరువైపుల ఉన్న డ్రైనేజీలు శుభ్ర పరిచారు. ఇండ్లలో ఉన్న నీటి గోళాలు, డ్రమ్ములు, కుండలు శుభ్రంగా ఉంచుకోవాలని, పరసరాల పరి శుభ్రత వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఏదేని అనారోగ్య సమస్యలు వస్తే ముందస్తుగా ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ మాశూక్ అలీ, హెచ్ఏ సత్యనారాయణ, ఏఎన్ఎం కనక దుర్గ శైలజ, ఆశావర్కర్ శ్రీదేవి పాల్గొన్నారు.



కేశవాపూర్‌లో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ - ములుగు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ములుగు శాఖ ఆధ్వర్యంలో మొదటి సారిగా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. 117మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజేజేబివై), ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన(పిఎంఎస్బివై) పథకాలపై ఖాతాదారులు, గ్రామ ప్రజలకు బ్యాంక్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ములుగు బ్రాంచ్ మేనేజర్ రమేష్ కుమార్, ఎం స్వస్థ కంపని ప్రతినిధులు కిరణ్, ఘనశేఖర్, వైద్యులు అనిల్, గణేష్, సర్పంచ్ కొయ్యల జయలక్ష్మి, ఉపసర్పంచ్ దుగ్యాల శ్రీనివాస్, ఎంపిటిసి తోగరు అశోక్, గ్రామస్థులు, మహిళ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన అజ్మత్ అలీ ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చులపాలయ్యాడు. ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60 వేల చెక్కును మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్,తాడిచెర్ల గ్రామశాఖ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బూడిద రాజసమ్మయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



క్రీడాస్థలంను ఎంపీడీఓ పరిశీలన

నవ తెలంగాణ - కాటారం

కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడ మైదానాన్ని శుక్రవారం ఎంపీడీవో శంకర్‌నాయక్ పరిశీలించారు. పాఠశాలలో సీఎం కప్ క్రీడలు నిర్వహించేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈనెల 15 నుండి 17 వరకు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో సీఎం కప్ నిర్వహించనున్నట్టు తెలిపారు. క్రీడాకారులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎమ్మార్వో జివాకర్ రెడ్డి, పి రమేష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐకి ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యుల సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబటిపెళ్లి గ్రామానికి చెందిన అమరేశ్వర ఆటో యూనియన్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. శుక్రవారం యూనియన్ అధ్యక్షులు వెంకటస్వామితో పాటు సభ్యులు ఎస్సై రాజ్‌కుమార్‌ను శుక్రవారం పోలిస్ స్టేషన్‌లో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుజ్జులా సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శిప్రధాన కార్యదర్శి తిరుపతికోశాధికారివేములవాడ దేవేందర్ సభ్యులు శ్రీధర్, వేణుగోపాల్, మురళి, రామకృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బూరుగుగూడెం గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్



కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా మహాదేవపూర్ ఉమ్మడి మండలం లోని బూరుగు గూడెం గ్రామంలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల పలిమెల ఎస్సై అరుణ్ సమావేశమై మాట్లాడారు. మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరించారు. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యక్ర మాలకు పాల్పడే మావోయిస్టులకు సహకరించినా, ఆశ్రయం కల్పించినా చట్టరిత్యా నేరమని హెచ్చరించారు. మావోయిస్టుల సమాచారం ఉంటే పోలీస్ లకు అందించాలని సూచించారు. అనుమానితులకు, కొత్త వారికి ఆశ్రయం కల్పించొద్దని అన్నారు. కొత్తవారు ఎవరైనా గ్రామం లోకి వస్తే వారికి సంబంధించిన సరైన ధృవపత్రాలు, ఆధార్ కార్డ్ చూపించాలని కోరి వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నాడు. ఈ కార్యక్రమంలో సివిల్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

జీవితకాలం పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడదాం

- జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జీవితకాలం పర్యావరణ పరిరక్షణ కోసం పా టుపడదాం అని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్డిఓ రమాదేవితో కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడదాం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిత్యజీవితంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలని ఆమె అన్నా రు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పు రస్కరించుకొని ప్రతి ఒక్కరు పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఇళ్లలో ఎల్ఈడి బల్బులు ట్యూబ్ లైట్లు వినియోగించుకోవా లన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను నిల్వ ఉంచు కోకుండా రిపేరు చేసుకుని వాడుకోవాలని సూచిం చారు. ఒక్కసారి



ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగం కాకుండా ప్లాస్టిక్ రహిత వస్తువులను ఉపయోగించు కోవలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఈవో విజయభాస్కర్, వరంగల్ పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏఈ సుభాష్ పాల్గొన్నారు.

తపాల సేవల విస్తరణలో జీడిఎస్ సిబ్బందిదే కీలకపాత్ర

- పెద్దపల్లి పోస్టల్ ఎస్‌పీ పసునూరి ప్రభాకర్

నవతెలంగాణ-మహదేవపూర్



తపాల సేవలు పల్లె పల్లెలకు విస్తరించడంలో జిడిఎస్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తు న్నారని పెద్దపల్లి పోస్టల్ సుపరిండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. ఈ సేవలను మరిం తగా విస్తరించి ప్రతి ఇంటికి చేరేలా జిడిఎస్ సిబ్బంది అనునిత్యం కషి చేయాల్సిన అవసరం ఉందని సిబ్బందికి సూచించారు. శుక్రవారం మహాదేవపూర్ తపాలా కార్యాలయంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద మరణించిన వసం సుశీల కుటుం బానికి రెండు లక్షల చెక్కును జెడ్పిటిసి గుడాల అరుణతో కలిసి లబ్దిదారులకు అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఉపయోగార్థం తపాలా శాఖలో అనేక పథకాలు ఉన్నాయని వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అధిక సంఖ్యలో అకౌంట్లు చేయించాలని సూచించారు. మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంపై అవగాహన కల్పించాలని, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర మహమ్మద్ అజా రుద్దీన్, ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్, మెయిల్ ఓర్షల్ బుర్రి శ్రీనివాస్, ఎస్పిఎం రాకేష్ తోపాటు జీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంధాలయాల అభివృద్ధికి సహకరించాలి

- జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలోని జిల్లా గ్రంధాలయం, జిల్లాలోని అన్ని శాఖ గ్రంధాలయాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ శుక్రవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి కోరారు. భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్ తో కలిసి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి పూల బొకే అందించారు. హైదరాబాద్‌లో రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ కార్యాలయం, పౌర గ్రంధాలయ శాఖ సంచాలకుల కార్యాలయం భవనం ప్రారభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం రాష్ట్ర గ్రంధాలయం సంస్థ చైర్మన్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్ని జిల్లాల గ్రంధాలయ చైర్మన్ లు,సెక్రటరీ లతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఉన్న గ్రంధాలయ ప్రస్తుత పరిస్థితిని వాటి వివరాలు, అభివృద్ధి కోసం చేసే చర్యల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనం తరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లా డుతూ... రాష్ట్రంలో ఉన్న పెద్ద గ్రంథాల యాల్లో ఒక్కటిగా ఉన్న ములుగు జిల్లా కేంద్ర,శాఖ గ్రంధాలయాలకు నిర్మాణాలకు అభివద్ధికి కృషి చేస్తామని, నిధులు మంజూ రు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్రం లోని అన్ని జిల్లాల చైర్మన్‌లు కలిసి మంత్రిని సన్మానించి సత్కరించారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ- కాటారం



ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాలకు కూలీలు 10 శాతం సంఖ్య పెంచాలని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి సంజీవరావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యం మేరకు యాక్టివ్ జాబ్ కార్డుల ప్రకారం ప్రతి గ్రామంలో 10 శాతం కూలీలు పనికొచ్చేలా చూడాలని కోరారు. దిన సరి కూలి వేతనం కనీసం 210 రూపాయలు వచ్చేలా పని చేపించాలని తెలిపారు. ఎండ తీవ్రత వల్ల నర్సరీలో పెంచుతున్న మొక్కలకు, ప్లాంటేషన్ మొక్కలకు ఉదయం సాయంత్రం నీటిని పట్టాలని సిబ్బందికి సూచించారు. మేడిపల్లి నుండి మస్తురుపల్లి వరకు ఎమ్మెల్యేపి మొక్కలకు వాచార్లతో ప్రతిరోజు సాసరింగ్, కలుపు తీయుట, రికార్డ్ సరి చేయుట, నీరు పట్టుట తదితర పనులను చేపించాలన్నారు. ప్రతిరోజు అన్ని పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకన్న, టీఏ శ్రీనివాస్, మనోజ్, రవళి, పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐ అనిల్‌యాదవ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

- యాదవ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర నాయకుడు కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్ యాదవ్‌ను అకారణంగా సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని, సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని యాదవ్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర నాయకుడు చింతల కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సులో గొడవ పడిన ఇద్దరినీ పిలిచి కాంప్రమైజ్ చేయాల్సిన విషయంలో ఎస్ఐ జీవితాన్ని బలిచేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇది కేవలం ఒక మతానికి సంబంధించిన పార్టీ కార్యకర్త కావడం, సదరు మహిళ ఫోన్ చేయగానే ఆ మత పెద్ద ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి చేయగానే సస్పెండ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ఎస్ఐ భార్య మరీ చిన్న పిల్లాడితో బస్ లో ప్రయణిస్తున్న క్రమంలో కాస్త జరగాలని అడిగినందుకు రాద్ధాంతం చేయాలా ? ప్రశ్నించిన ఎస్ఐ పై బూతులు తిడుతూనే సదరు మహిళ వీడియో తీయడం, ఆ మతానికి సంబంధించిన వాళ్ళను పిలిచి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి రాద్ధాంతం చేయడం, ఒక మతపెద్ద ఫోన్ చేయగానే ప్రభుత్వ పెద్దలు సస్పెండ్ చేయాలని ఎస్పీని ఆదేశించడం దుర్మార్గపు చర్య అన్నారు. కనీసం విచారణ చేయకుండా ఆరోపణలతోనే సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఈ పరిస్థితిలో ఎస్ఐ అనిల్ కుమార్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.యాదవ జాతిపై జరుగుతున్న అన్యాయాన్ని నిలదీయాలన్నారు. ఎస్ఐ సస్పెన్షన్ ఎత్తివేసే వరకు ఐక్యత చాటాలన్నారు.



పదోన్నతి పొందిన డీపీఆర్ఓ రఫిక్‌కు కళాకారుల ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ - ములుగు

ఇటీవల డిపిఆర్ఓగా పదోన్నతి పొందిన ఎండి రఫీను సాంస్కృతిక సారథి కళాకారులు శుక్రవారం ఆత్మీయ సన్మానం కార్యక్రమం చేశారు. జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సాంస్కృతిక సారధి కళాకారులు డిపిఆర్ఓ రఫీకి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ములుగు జిల్లా పౌర సంబంధాల అధికారిగా కలెక్టర్ ఆఫీస్ పరిధిలో ఇన్‌చార్జి డీపీఆర్ఓగా ఉన్న మహమ్మద్ రఫీక్‌ను సారథి కళాకారులు సన్మానించారు. పటిష్టమైన వ్యవస్థకు మీలాంటి అధికారులు అవసరమని కళాకారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ బుచ్చన్న ,ధారా దేవేందర్, రాగుల శంకర్ ,ఈర్ల సాగర్, కనకం రాజేందర్ ,అడ్డూరి శ్రీనివాస్ ,మార్త రవి,ఎండి రహీముద్దీన్ ,బోడ కిషన్,రేలా విజయ్ కుమార్, రేలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ నగర సంకీర్తనలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క హనుమాన్ స్వాముల నగర సంకీర్తనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ హనుమాన్ స్వాముల దీక్షలు పలప్రదం కావాలని, మాల ధారణ మొదలుకొని మాల విరమణ వరకు స్వాములు క్షేమంగా ఉండాలని కోరారు. ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జూనియర్ అసిస్టెంట్ నర్సయ్యకు పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని పంభాపూర్ గ్రామానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ అర్రెం నర్సయ్య గారి తల్లి సారక్క దశదినకర్మకు సోమవారం ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డిఇ పులుసం నాగేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఈసం బుచ్చయ్య, జిసిసి డైరెక్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయ సంఘం నాయకులు కుంజ పగడయ్య, మాజీ సర్పంచ్ పోలేబోయిన కష్ణ, మేడారం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాలి కన్నయ్య, ఎంపీటీసీ నాలి సుమలత రమేష్ లు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. జూనియర్ అసిస్టెంట్ నరసయ్య తండ్రిగారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, ఆదివాసిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు 'పూర్ణిమ' ఆశీర్వాదం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని రంగాపూర్ గ్రామంలో కీర్తిశేషులు ఇర్ప రామారావు టీచర్ గారి కుమారుని వివాహ శుభకార్యానికి శుక్రవారం సామాజిక న్యాయ వేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, ఎస్సీ ఎస్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి హాజరై ఆశీర్వదించారు. అనంతరం రంగాపురం గ్రామంలో వీధి, వీధులు తిరిగి అక్కడి ఆదివాసి జీవన విధానంపై ఆరా తీశారు. అనంతరం పంబపూర్ లోని క్లాస్ మెంట్ నరసయ్య తల్లి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పమర్శించారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యదర్శి తోట సత్యం, విద్యార్థి విభాగం కొప్పుల రవీందర్ భగవాన్, క్లాస్మేట్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం గుమ్మలపల్లి గ్రామంలో ఇటీవల మతి చెందిన రేగొండ నరేష్ కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కొలుగురి రవీందర్, కంకణాల దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దళారులను నమ్మి మోసపోవద్దు

- 11వ వార్డ్ కౌన్సిలర్ బానోతు రజిత జుమ్మలాల్

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి మున్సిపల్ 11 వ వార్డు కౌన్సిలర్ రజిత జుమ్మలాల్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు వేషాల పల్లెలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. యాసంగిలో రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులెవరు దళారుల నుండి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులెవ్వరు అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కషి చేస్తుందని పెట్టుబడి సాయం కింద రైతుబంధు ద్వారా ఎకరాకు రూ. 10వేలు, మతి చెందిన రైతులకు రైతు బీమా కింద రూ. 5 లక్షల రూపాయలు అందజేస్తూ, రైతులు పంటలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటల కరెంటును అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లం ఇన్‌చార్జి వేషాల సత్యవతి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పర్శ వేణి సాంబయ్య, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీటీసీలు

నవతెలంగాణ-గణపురం

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, కాల్య సాగర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రం శివారు కొత్తపల్లిలో శ్రీరామ మాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ.2060, సి గ్రేడ్ కు రూ.2040 పొందాలన్నారు. అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు బొల్లం అరుణ భాస్కర్, ఏఈఓ మౌనిక, స్థానిక నాయకులు చెలుమల్ల సంపత్, బిజెపి మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్ట కుమార్, ల్యాదల్ల సమ్మయ్య కొయ్యల మొగిలి, మచ్చిక శంకర్, మొగిలి పాక శ్రీను, సిరంగి భద్రయ్యముత్యాల రాజు, మల్లయ్య ఉడుత రవి, కుమార స్వామి, మారుతి, బ్రహ్మానందం, అభిలాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి.

నవతెలంగాణ-గణపురం

రైతులు అధైర్య పడవద్దని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని ఒద్దులపల్లె, గాంధీనగర్, గణపురం గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడొద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట మొత్తం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్, బత్తుల విజయ అశోక్ రెడ్డి, మాధవ్, మమత సుధాకర్, ఎంపీటీసీ మూటపోతుల శివశంకర్ గౌడ్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, డైరెక్టర్ తూర్పొనూరి రమేష్ గౌడ్, సురేష్, ఏఈఓ సోని, మౌనిక, సీఈవో విజయ్, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.



వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దండి

- మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

వ్యాధి రహిత గ్రామంగా మహాదేవపూర్‌ను తీర్చిదిద్దండి అని మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్యం పై ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతున్న విషయం విధితమే. గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై పరివర్తన తెచ్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం శుక్రవారం ఎనిమిదో రోజు కొనసాగింది. శివాజీ చౌక్ నుండి గులామోద్దీన్ మూల వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించారు. డ్రైనేజీల్లో పూడిక మట్టి తొలగించారు. ఇల్లు-పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని సర్పంచ్ అన్నారు. ఇంటింటా చెత్త బుట్టలు వినియోగించాలని, ఆరుబయట, డ్రైనేజీల్లో,బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని అన్నారు. పరిసరాల పరిశుభ్రతే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి గ్రామ కార్యదర్శి సమ్మయ్య, పారిశుధ్య కార్మికులు,కాలనీ వాసులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



యువత వ్యాపారంలో రాణించాలి

- ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేటి సమాజంలో యువత స్వయం ఉపాధికై చిన్న చిన్న వ్యాపారాల్లో రాణించాలని ఎస్సై సీహెచ్ కరుణాకరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రా గ్రామంలో మేడారం వెళ్లే రహదారిలో హనుమాన్ ఆటో కన్సల్టెన్సీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ రావు మాట్లాడుతూ ప్రతిభావంతులైన యువకులందరూ ఆర్థిక ఎదుగుదల కోసం చిన్నచిన్న వ్యాపారాలను స్వయం ఉపాధిగా ఎంచుకొని రాణించాలని సూచించారు. రాకేష్ ఆటో కన్సల్టెన్సీతో ఎందరికో ఉపాధి చూపించొచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పసర ఆటో యూనియన్ నాయకులు, భూక్య అంజిబాబు, చల్ల శ్రీనివాస్, అశోక్ సురేష్, రఫీక్, కాళీ, సెల్వం రతన్ సింగ్, సిద్ధు,ఫెరోజ్, సర్వర్, నారాయణ, ప్రకాష్, శేఖర్, మేడారం ఆటో యూనియన్ నాయకులు, ఓనర్లు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వాదం

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కవ్వం పెళ్లి సారయ్య కుమారుడి వివాహానికి, ములుగు కేంద్రానికి చెందిన మంకిడి యశోద సాంబయ్య ల కుమారుడి వివాహానికి, వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు కూతురి వివాహానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, సదానందం, సుధాకర్ కట్టేకొళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ చేయూత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన జంగ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రూ.6 వేల నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిందం రవి, మారేపల్లి రవీందర్, బాసాని మార్కండేయ, వంగాల పరమేశ్వర్, మారపల్లి రాజు, కట్టయ్య, రాజేందర్, చిరంజీవి, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.



అనాథ పిల్లలకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు శివాజీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక యూత్ నాయకులు వడ్డేపల్లి నందు గల ఓయాసిస్ అనాథఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ తమ పుట్టినరోజు వేడుకలను అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనాథలకు సేవచేయడం గొప్ప భాగ్యమన్నారు. ఈకార్యక్రమంలో బాస్కె రవి, దిలీప్, ఆకారపు సాగర్, ప్రదీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతిఒక్కరూ ఇంటిపరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు. మండల కేంద్రం లోని పాత ఎస్సీకాలనీలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిరుపయోగంగా ఉన్న పాతబడిన ఇండ్లు ఉంటే వెంటేనే కూల్చివేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి రఘు, ఏఎం ఎం హేమలత, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వన ప్రేమికుడు

నవతెలంగాణ-నెక్కొండ



పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా గుండ్రపల్లి గ్రామ నివాసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రహేలాతస్వీర్ సమక్షంలో అల్ల నేరేడు పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటారు. డాక్టర్ తస్వీర్ మాట్లాడుతూ నల్లగొండ సమ్మయ్య భావితరాలకు ఉపయోగపడే విధంగా ఆరోగ్యకరమైన ఆక్సిజన్ అందించేలా మొక్కలు నాటడం, సంరక్షణ చేసి నీరుపోసి పెంచడం. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, భవిష్యత్తు తరాలకు

ఉపయోగపడే విధంగా ఈసామాజిక సేవ చాలాగొప్ప విషయమని సమ్మయ్యని అభినందించారు. వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, అంకితభావంతో సేవలందిస్తున్న నర్సులందరికీ అంతర్జాతీయ దినోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యకమంలో స్టాఫ్‌నర్స్ శారద, పీహెచ్ ఎన్.అరుణ ఆశా వర్కర్లు జయ, మాలతి తదితరులు పాల్గొన్నారు.


పునరుత్పత్తి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చెరువుకొమ్ము తండాలో శుక్రవారం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ - బిసిఐరీ జనరేటివ్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ కార్యక్రమంలో పియు మేనేజర్ టి.శ్రీధర్ మరియు ఫీల్డ్ కార్యకర్త జాటోత్ భద్రు నాయక్‌లు నేల పునరుత్పత్తి వ్యవసాయంపై రైతులకు మారి సంస్థచే ఏర్పాటు చేయబడిన ప్రజ్వల్ సంస్థ వారు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నేలను సారవంతం చేసుకునే పద్ధతులపై అవగాహనా కల్పించారు. ప్రజ్వల్ సంస్థ తరుపున రైతులకు సిటీ కంపోస్ట్ అందిస్తామని చెప్పారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంగెం



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి వసంతాపూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసరం17వ డివిజన్ పరిధిలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతే రాజు అనే మాటను నిజం చేసే విధంగా రైతు పక్షపాతిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని 17వ డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కేడల జనార్దన్, డైరక్టర్ గద్దెకొమురమ్మ, డివిజన్ అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్, నాయకులు ఊరుగొండ కుమార్, రైతు అధ్యక్షులు పోచన స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు బొజ్జయాదగిరి, ప్రధాన కార్యదర్శి మాటేటి సురేష్, గుండెకారి జగదీశ్వర్ రావు, మహేందర్,అవునూరి కుమారస్వామి, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నార్లపూర్ పార్టీ అధ్యక్షుడు ఓరగంటి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకి గాయంకావడంతో ఆయన ఇంటికివెళ్ళి పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. జరిగిన ఘటనపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, స్థానిక సర్పంచ్ నీలా సమ్మయ్య, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగాల కార్మికుడు లక్క రామానుజం అనారోగ్యంతో ఇటీవల మరణించగా శుక్రవారం శ్రమశక్తి అవార్డు గ్రహీత బస్కె దశరథం, సంఘం నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘం పక్షాన కార్మికుని భార్య రేణుక, కుమారుడు రతన్ కుమార్‌కు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాములు, బస్కె భద్రయ్య, భాషబోయిన కుమార్, రామకృష్ణ, నాగరాజు, చంద్రు, సుధాకర్, లక్ష్మణ్, ఆనందం, రాజు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.5 లక్షల విరాళం

నవతెలంగాణ-రాయపర్తి




మండలంలోని మైలారం గ్రామంలోని రామాలయంలోని ధ్వజ స్తంభం ఏర్పాటు సందర్భంగా నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ అధినేత మదన్‌మోహన్‌రెడ్డి, యాదవ రెడ్డి సరోజనమ్మ కుమారులు వారి తాత, నానమ్మలైన పరుపాటి చిన్నవెంకటరెడ్డి-తిరుపతమ్మ, బిల్లా సోమిరెడ్డి - లక్ష్మి జ్ఞాపకార్థం రూ.5,00,116లు అన్నదాన కార్యక్రమానికి విరాళంగా శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్తులు ఏకతాటిపై నిలిచి దైవభక్తితో ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగుకుమార్, గ్రామ సర్పంచ్ సుమతి యాగారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు పైడిపల్లి భీమారెడ్డి, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు ల్యాతాకుల రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ వద్దు రైల్వే గేటే ముద్దు

న్యూ శాయంపేట వాసుల వినూత్న నిరసన

నవతెలంగాణ-హన్మకొండ



ప్రతి కాలనీలో లేదా డివిజన్లో తమకు ప్రభుత్వం వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉం టారు కాని న్యూ శాయంపేట వాసులు శుక్రవారం న్యూ శాయం పేట రైల్వేగేట్ వద్ద వినూత్న నిరసన చేపట్టారు. తమకు అండర్ పాస్‌రైల్వే దారి వద్దు మాకు రైల్వే గేటేముద్దు అని రోజంతా నిరసన చేపట్టి స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుకు వినతిపత్రం అందించారు. గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేట రైల్వే గేటును రెండు, మూడువారాల్లో మూసే ప్రతి పాదనను కేంద్ర ప్రభుత్వ రైల్వేశాఖ సిద్ధం చేసుకున్నది. ఈ విషయం తెలు సుకున్న న్యూశాయంపేట రైతాంగం స్థానిక ప్రజలు రైల్వే గేట్ ను చేరుకొని రైల్వే గేటును మూసి వేయకూడదని అనునిత్యం రద్దీగా ఉండే రైల్వే గేట్ మూసివేసి మా జీవన విధానాన్ని విధ్వంసం చేయొద్దని అండర్ పాస్ వద్దు రైల్వే గేట్ ముద్దు ఫ్లైఓవర్‌ని నిర్మించాలి ప్రజలకు సహాయ సహకారాలను సమకూర్చాలని నినాదాలు చేస్తూ స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి



హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు ఎ లాంటి ఇబ్బందిగా కలగకుండా త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకోవాల ని రైతులు వరిధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. తేమ లేకుండా నాణ్యమైన వరిధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ఆమె వెంట సొసైటీ చైర్మన్ కేడీసీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్‌గౌడ్, తహశీల్దార్ గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఏడిఏ దామోదర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో తూర్పాటి సునీత, బ్యాంకు సీఈఓ తిరుపతి,హింగె శివ కుమార్ ఉన్నారు.

సంగెం : మండలంలోని తీగరా జుపల్లి, మొండ్రాయి గ్రామాలలో కాలోజీమ్యాక్స్ ఆధ్వర్యంలో వడ్లకొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ కందగట్లకళావతి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వరి గింజని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలుచేస్తుందని, అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని కల్లాలవద్దే ఆరబోసుకొని తేమశాతం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధరపొందాలన్నారు. రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుం దని, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు ఇ స్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, రై తులు పండించిన ప్రతిగింజను ప్రభుత్వమే కొంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కందగట్ల నరహరి, సర్పంచులు కరుజు గుత్త రామాగోపాల్, గూడకుమారస్వామి ఇజ్జగిరి స్వప్న అశోక్ మెరుగు మల్లేశం,ఎంపీటీసీలు రంగరాజు నరసింహస్వామి, కొనకటి రాణిమొగిలి, ఉపసర్పంచ్ సొలగుడి రఘు,సొమ్లాతండా సర్పంచ్ మంగ్యానాయక్, మండల యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం, ఏట యాకయ్య, ఏతఓ రాజేందర్ పాల్గొన్నారు.

సింగరాజుపల్లెలో ...

దామెర : మండలంలోని సింగరాజుపల్లెలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఉప్పుల రజితతో పాటు ఎంపీపీ కాగితాల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై వడ్ల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ముఖ్యమంత్రి కేసీఆర్ మద్దతు ధరను కల్పించి రైతులను ఆదుకుంటున్నారన్నారు. రైతులు ఆరబోసిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.

ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, కృష్ణమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, ఉప్పుల సత్యం, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమకొండలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభం





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ఆపరిసర ప్రాంతాలవారి జీవనశైలికి సరితూగే షాపింగ్ అవసరాలను దష్టిలో ఉంచుకొని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు తమ 30వ షోరూమ్ శుక్రవారం హనుమకొండలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ తార కుమారి పూజా హెగ్డేహాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం షాపింగ్‌మాల్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభో త్సవ తర్వాత కుమారి పూజా హెగ్డే షోరూమ్ లోని వివిధ వైవిధ్యభరితమైన వస్త్రాలను సందర్శించారు. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రావడం తనకుఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఆమె తెలిపారు. ఇందులో సాంప్రదాయ శైలి మొదలుకొని అత్యంత అధునాతన జీవనశైలిని ప్రతిబింబిస్తూ అన్ని తరాల వారి అభిరుచులకు సరితూగే.. కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. రాబోయే పెళ్లిళ్ల సీజన్ కి చక్కగా సరిపోయే వస్త్రాభరణలతో ఎన్నో వెరైటీలు లభించడం ప్రత్యేకత అనిఆమె తెలిపారు. ఈ షోరూం వారి ఆఫర్లు వినియోగించుకొని, ఈప్రాంతం వారు తమ అభిరుచులను ప్రతిబింబించే వస్త్ర భరణాలను, అత్యుత్తమమైన ధరలకు పొందగలరని తెలిపారు. వీటితో అన్నివేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆశిస్తూ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సరికొత్త షోరూంలను సందర్శించవలసిందిగా అందర్నీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా షాపింగ్ డైరెక్టర్ సురేష్, డైరెక్టర్ అభినవ్, మరో డైరెక్టర్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

నేతల రాకతో షాపింగ్‌మాల్‌లో సందడి

హనుమకొండ అశోకహోటల్ ఎదురుగా, పాత పొద్దుటూరి కాంప్లెక్స్ ,మెయిన్ రోడ్ లో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ షోరూం అన్ని హంగులతో ముస్తాబైంది. షోరూంను ప్రముఖ రాజకీయ నాయకులు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్, కూడా చైర్మన్ సుందర్ రాజ్ సినీ తార పూజా హెగ్డే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలం గాణలో హైదరాబాద్ తర్వాత హనుమకొండ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుంది. రోజురోజుకు పెద్దపెద్ద మాల్స్ నగరానికి రావడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి షాప్స్‌ను నగరప్రజలు వినియోగించుకోవచ్చు సరికొత్త వెరైటీలు అందుబాటులో ఉంచుతున్నట్లు షోరూం నిర్వాహకులు తెలిపారు.అలాగే బంగారు ఆభరణాలను అతి తక్కువ ధరలకే అందించడానికి, అతిపెద్ద జ్యులరీ సెక్షన్ ను వరంగల్ ట్రై సిటీ ప్రజలకు అందుబాటు లోకి తేనుంది. ఈ సౌత్ ఇండియా షాపింగ్‌షోరూంలో డిజైనర్‌సారీస్, సిల్క్ సారీస్, గార్గ్స్, చుడిదార్, డ్రెస్ మెటీరియల్, మెన్స్ వేర్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నిర్వాహకులు మాట్లాడుతూ సరసమైన ధరలకేదుస్తులు, జ్యుయలరీ 4లక్షల వెరైటీలు, రూ. 150 నుండి అందుబాటులో ఉన్నాయన్నారు. ట్రైసిటీస్‌లోని ప్రజలందరూ షోరూంలో షాపింగ్ చేయాలని, తక్కువ ధరలకే నాణ్యమైన నాణ్యతతో కూడిన వస్త్రాలను, జూలరీని.షాపింగ్ మాల్ లో ఉంచడం జరిగిందని, వారు తెలిపారు.

ఎంజీఎం ఆసుపత్రిని అప్రతిష్టపాలు చేయవద్దు

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పేదలకు వరప్రదాయని అని ఎంజీఎం ఆస్పత్రిని కావాలని కొందరు వక్రీకరణ చేస్తూ చిత్రాలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసివైరల్ చేస్తున్నారని ఇలాంటి అసత్య ప్రచారాల వల్ల పేదలు ఆసుపత్రికి దూరం అవుతారని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరిండెంట్ వి.చంద్రశేఖర్ తెలియజేశారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో భార్యను భర్త ఆసుపత్రి నుండి వీపుపై మోసుకు వెళ్తున్న చిత్రం సోషల్ మీడియాలో శుక్రవారం వైరల్ అయింది. అన్నివాట్సప్ గ్రూపుల్లో చెక్కర్లు కొట్టిన ఈ వీడియోపై వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరిండెంట్ వివరణ ఇస్తూ ఒక ప్రకటనను పత్రికలకు జారీ చేశారు. ఎంజీఎం ఆస్పత్రిలో వీల్ చైర్లు లేక రోగిని వీపుపై తన భర్త తీసుకు వెళతున్నట్లుగా ఫోటో తీసి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేసి ఆసుపత్రిని అభాసుపాలు చేస్తున్నారని ఇలాంటి అసత్య వార్తలు మంచిది కాదని హితవు పలికారు. వాస్తవానికి ఆ ఫోటో కొత్తగూడెం ప్రాంతానికి చెందిన మాలోతు లక్ష్మీ తన భర్త లచ్చులది. శుక్రవారం డ్రెస్సింగ్ కోసం ఎంజీఎం ఆసుపత్రికి వచ్చి డ్రెస్సింగ్ పూర్తి అయిన అనంతరం పేషంట్ కేర్ సిబ్బంది వీల్ చైర్ మీద ఆమెను క్యాజువాలిటీ నుండి బయటకు తీసుకు వెళ్తుంటే భర్త ఆస్పత్రిలో రబ్బరు కాలు అందిస్తున్నట్లుగా తెలుసుకొని కాళీపర్ సెంటర్ విభాగానికి వెళ్తానని చెప్పి చెట్టువద్ద భార్యను దింపమని పేషంట్ కేర్ సిబ్బందిని కోరగా వారు చెట్టు వద్ద దిగబెట్టి వేరే రోగిని వీల్‌చైర్‌పై తీసుకువెళ్లారు.రబ్బరుకాలు విభాగానికి వెళ్లిన భర్త తిరిగి వచ్చిన అనంతరం చెట్టువద్ద ఎండ ఎక్కువగా ఉండడంతో భార్యను వీపుపై మోస్తూ పక్కనఉన్న ఇంకోచెట్టు వద్దకు తీసుకువెళ్లాడు. దీన్ని కొందరు వీల్ చైర్లులేక రోగులు అవస్థలుఇదే ఎంజీఎం ఆస్పత్రి పనితీరు అంటూ సామాజిక మాధ్యమాల్లో లైక్ కోసం వైరల్ చేశారని ఇది అత్యంత బాధాకరమన్నారు. పేదలకు ఉపయోగపడే ఆసుపత్రిపై నమ్మకం కోల్పోయేలా అసత్యప్రచారాలు చేయడం మంచిది కాదని పేద రోగులకు సంబంధిం చిన ఆసుపత్రిని అప్రతిష్టపాలు చేయడం వల్ల ఆసుపత్రిపైనమ్మకంపోయి పేదలుప్రైవేటుకు వెళ్లి నష్టపోతారని నిజానిజాలుతెలుసుకోవాలన్నారు. నిత్యం 3500 వరకు ప్రతిరోజు పేదలు వస్తారని అసత్యప్రచారాలు చేసి వారి నమ్మకాన్ని పోగొట్టొద్దన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎల్కతుర్తి తహసిల్దార్ గుజ్జుల రవీందర్‌రెడ్డికి ఇళ్ల పట్టా లు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎల్కతుర్తి తహశీల్దార్ ఆఫీస్‌దగ్గరచేసిన ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు మాట్లాడుతూ.. ఎల్కతుర్తి 294 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకుని నివాసముంటున్న ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ రంగాలకు, చెందిన పేదలకు , జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వం వారికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోటి పట్టాలు ఇస్తామని చెప్పడం జరిగిందని గుర్తు చేసారు. ఇక్కడ అర్హులైన, పేదలకు ఇండ్ల పట్టాలు, ఇవ్వాలని అలాగే మౌలిక వసతులైన , రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కరెంట్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రాష్ట్ర కమిటీ సభ్య రాలు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యురాలు, లోకిని స్వరూప,జిల్లా కమిటీ సభ్యుడు ఈర్ల సురేందర్, శనిగరపు రాజయ్య, ముద్ర కోళ్ల యాదగిరి, దుంపేటి అరుణ, ఎల్కతుర్తి సిఐటియు మండల కన్వీనర్, వీణవంక రమేష్ చారి,కమిటీ సభ్యులు, గుడిసె వాసులు, పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు



ముల్కలగూడెం గ్రామానికి చెందిన జక్కుల రవికుమార్ కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఒక లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తమ నివాసంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి లక్ష్మణ్, జక్కుల రాజు, సింగరాపు రాజు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్‌లో ఆర్టీసీ కార్గో సేవలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్‌లో హనుమాన్ ఆటో మొబైల్ యందు టీఆర్టిసి లాజిస్టిక్ (కార్గో)సెంటర్‌ను వరంగల్ ఖమ్మం ఏటీఎం వేణుగోపాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ఆర్టీసీ లాగిస్టిక్స్(కార్గో)అతి తక్కువ ధరకు, వేగంగా భద్రంగా మీ యొక్క పార్సెల్ ను మీరు కోరుకున్న గమ్యస్థానాలకు చేరవేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పర్వతగిరి మండల, చుట్టుప్రక్క గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు ఏజెంట్ ఎస్.రమేష్ సెల్,8500314624, డిఎంఈ చైతన్యకుమార్ 9154298766, తొర్రూర్ బస్టాండ్ కార్గో 8374864357 కు సంప్రదించగలరు.

ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్‌ను శుక్రవారం కాశిబుగ్గలో భారత జాగృతి వరంగల్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు పెండ్యాల సోనిబాబు సన్మానించారు. నగరంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన రాజీవ్‌సాగర్ అనంతరం కాశిబుగ్గలోని జాగృతి కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జాగృతి తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు సోనిబాబుకు సూచించారు. ఈకార్యక్రమంలో జాగృతి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కోరబోయిన విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి దొనికెన కుమారస్వామి, వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ మేకల రాజేందర్, ఇమ్మడి రాము, అంబాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి పరామర్శ


నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని సూరిపెల్లి గ్రామంలో గురువారం రాత్రి తాటి చెట్టుపై నుంచి పడి కక్కెర్ల రామన్న ను శుక్రవారం గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ దొనికెల సారంగపాణిగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, ఎంపీటీసిలు వాగ్య, లింగ్యాలు పరామర్శించారు.

మార్కెట్‌లోని సమస్యలు పరిష్కరించండి

మండలి డిప్యూటీ చైర్మన్‌కు ఛాంబర్ వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు, వ్యాపారులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శుక్రవారం మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్‌ను తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేఅందించి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఛాంబర్ ప్రతినిధులు బండప్రకాష్‌ను మార్కెట్‌ను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించవలసిందిగా ఆహ్వానించారు. ఛాంబర్ ప్రతినిధుల కోరికపై త్వరలోనే తాను వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బండ ప్రకాష్ హామీ ఇచ్చినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్, వివిధ సెక్షన్ల ప్రతినిధులు లోలకపురి సురేందర్, గోనె సుదర్శన్ రెడ్డి, పూనాటి హరిబాబు పాల్గొన్నారు.

బొమ్మల కట్టయ్య సేవలు మరువలేనివి

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట రైల్వే పరిశ్రమల ఏర్పాటులో బొమ్మల సత్తయ్య సేవలు మరువలేనివని తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ అన్నారు. రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రజారత్న, ఓరుగల్లు అంబేద్కర్‌గా పేరుగాంచిన బొమ్మల కట్టయ్య ద్వితీయ వర్ధంతి కార్యక్రమన్ని తెలంగాణ రైల్వేఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కొండ నర్సింగరావు అధ్యక్షతన కాజీపేట రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా రైల్వే రిటైర్డ్ పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రపు సుధాకర్‌రావు, రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ హాజరై బొమ్మల కట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కట్టన్న కాజీపేట రైల్వే డీజిల్ లోకోషెడ్లో రైల్వేఉద్యోగిగా బాధ్యతలు చేపట్టి బడుగు, బలహీన వర్గాల కొరకు అనేక సేవలు అందించేవారన్నారు. నిస్వార్థ సేవకుడిగా రైల్వేలో పదవీవిరమణ పొందిన తర్వాత చిన్నఇల్లు కట్టుకున్నారని, హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఓల్డ్ బస్ డిపో రోడ్ కూడలిలో వరంగల్ లోనే అతి భారీ అంబేద్కర్ విగ్రహం స్థాపించి, కూడలికి అంబేద్కర్ సెంటర్ అని పేరొచ్చేలా చేశారనన్నారు. తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆవిర్భావం నుండి ప్రతీ పోరాటంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ ఏర్పాటు, రైల్వే వ్యాగన్ పరిశ్రమ, ఫిట్లైన్లు, టౌన్ స్టేషన్ ఆధునీకరించాలని పోరాటాలలో చురుకుగా పాల్గొన్నారని వారి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సారయ్య, జిట్టా రాజలింగ, మాధవరావు, సింగారపు రవికుమార్,తరాలసందీప్‌రావు, రవీందర్, శ్రీను బాబు, హెప్సిబజర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత


నవతెలంగాణ-శాయంపేట



పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారి పేట గుట్టల సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు తరచు ప్రమాదాలబారిన పడుతున్నారు. దీంతో స్పందించిన ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు క్రషర్ యజమానులతో మాట్లాడి డస్ట్‌తో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు. ప్రమాదాల నివారణకు నడుం బిగించిన పోలీసులకు వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



రైతులు పండించిన పంటలను విక్రయించేందుకు అందుబాటులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలని అలంకానిపేట సర్పంచ్ అనంతలక్ష్మి రవి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కర్పూరం శ్రీనివాస్‌లు కోరారు. మండలంలోని అలంఖానిపేట గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని కల్లాల వద్దే ఆరబోసుకొని తేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, చీకటి యాకలక్ష్మి ఉపేందర్, సొసైటీ డైరెక్టర్‌లు కోరుకొండ యాకయ్య, మాదాసు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు కంటిపరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-సంగెం






మండలంలోని ముమ్మిడివరం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఇజ్జగిరి స్వప్నఅశోక్ తో కలిసి ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని, అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా కంటి చూపు మందగించినా ఆసుపత్రికి వెళ్లలేక అంధకారంలో మగ్గుతున్న పేదలను, వృద్ధులను కంటి వెలుగుతో ఆదుకునేందుకే ప్రభుత్వం ఈ కార్యకమాన్ని చేపట్టిందన్నారు. ఈకార్యకమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కందగట్ల నరహరి, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి, ఉప సర్పంచ్ నాళం వీరస్వామి, వార్డుమెంబర్లు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఇనగాల

నవతెలంగాణ-సంగెం

పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, పిసిసి సభ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి గీసుగొండ మండలంలోని గొర్రెకుంట గ్రామానికి చెందిన మేకల లక్ష్మి-కట్టయ్య యాదవ్ దంపతుల ప్రథమ పుత్రుడు అఖిల్‌యాదవ్-స్నేహల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, గుడేప్పాడ్ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి, పరకాల యూత్ కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి మేకల అనిల్‌యాదవ్, గొర్రెకుంట గ్రామ కమిటీ అధ్యక్షులు ల్యాదేల్ల సంపత్, మాజీఅధ్యక్షులు నమిండ్ల క్లైమేట్,మ్యాదర బోయిన వెంకటేష్, జన్ను ఎలియజర్, కట్కూరి రవి తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని బండ్ల గూడెం గ్రామంలో స్వయంభువుగా వెలసిన బండగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా శుక్రవారం ప్రథమారాధన, శాంతికళ్యాణం,మహారాజభోగం,మంగళశాసనం,భక్తులకు తదియరాధన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానాదా జీయర్ స్వామి వారి దివ్య శ్రీ కరకములచే ధ్రువమూర్తి ప్రతిష్ఠ కావించబడుతుంది కావున లింగాల ఘనపురం బండ్లగూడెం వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారి కళ్యాణం వీక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు విజయ ,విజయమనోహర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

26వ రోజుకు వీవోఏల సమ్మె



నవతెలంగాణ-గూడూరు

వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరింది. నిరసన కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఉత్తరాలు పంపారు. కనీస వేతనం 26 వేల రూపాయలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా సౌకర్యం, అభయ హస్తం డబ్బులు ఇవ్వాలి, పావుల వడ్డీలు స్త్రీ నిధి పావుల వడ్డీలు ఇవ్వాలి, పే డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉత్తరాలు పంపారు. ఈ సమ్మెలో వీవోఏల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నాన్యబాల పురుషోత్తం, కోశాధికారి మల్లెబోయిన శ్రీలత, క్లస్టర్ రాములు, కళ్యాణ్, శారద, సుధాకర్ మౌనిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.



పైప్‌లైన్ లీకేజీతో తాగు నీరు కలుషితం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని జయ్యారం గ్రామంలో పైపు లైన్ లీకేజీతో తాగునీరు కలుషితం అయి అనారోగ్యం పాలవుతున్నామని, వీధులు చెరువును తలపిస్తున్నాయని గ్రామస్థుల ఆరోపిస్తున్నారు.గ్రామశివారులో ఉన్న మంచినీటి భావి నుంచి ఎస్సీ కాలానికి త్రాగునీరు అందించే మెయిన్ పైపులైన్ ఎరుకలకాలనీ వద్దలీక్ అయిందన్నారు. కొన్ని కాలనీలకు మంచినీరు అందక ఇబ్బందులు పడుతుంటే మరికొన్ని వీధుల్లో పైపు లైన్ లికేజితోనీరు వృథాగా పోతుందని ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయమై గ్రామ సర్పంచ్, కార్యదర్శులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల విద్యుత్ బిల్లు చెల్లించకపోవడంతో మంచినీటి బావికి అమర్చిన స్టార్టర్లను విద్యుత్ అధికారులు తీసుకుపోయి గ్రామానికి కొన్నిరోజులు మంచి నీటి సరఫరా నిలిచిందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరించి పైపులైన్ లీకేజీని అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీజేపీ కుట్రలను తిప్పి కొట్టండి : వీరన్న



నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. శుక్రవారం స్థానిక ప్రజాపంద పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీల సమస్య లపై ఈనెల 15న జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. వ్యవసాయ కూలీల వలసలను నిరోధించడానికి తీసుకొచ్చిన ఈ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యపరుస్తూ పూర్తిగా రద్దు చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. గతంలో పనిచేసిన కూలీల వేతన బకాయిలను విడుదల చేయకపోవడం,కూలీల కార్డుకు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ లింకు చేయాలనే నిబంధనం తీసుకురావటం తదితర సమస్యలను ప్రభుత్వమే సృష్టిస్తుందన్నారు.పెరిగినఅన్ని రకాల ధరలను దృష్టిలో పెట్టుకొని ఒక రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని ఆయన కోరారు.పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, నీడ వసతి, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలన్నారు.గడ్డపారలు, పారలు,తట్టలు విడిగా కొనివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కూలీల గ్రూపులలో పర్మినెంట్ గ్రూపులని టెంపరరీ గ్రూప్‌లని విభజించటం, కొత్త కార్డులు ఇవ్వకపోవడం, ఒకే కార్డుపై కుటుంబాంత పని చేయాల్సి రావటం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. గ్రామీణ ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరడమే కాకుండా కేంద్రంపై గట్టిగా ఒత్తిడి తీసుకురావాలన్నారు.బహిరంగంగా కేంద్ర ప్రభుత్వం అంతర్గతంగా రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని కుట్రతో పనిచేస్తున్నాయని ఆరోపించారు.వీటిని పరిష్కరించాలని కోరుతూ ప్రగతిశీల అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మే 15న మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతానవీన్, నిమ్మగడ్డ సత్యం,లకావత్ బీమా,ఎండి.రియాజ్, రవి పాల్గొన్నారు.

బండగుట్ట శ్రీ లక్ష్మినరసింహా స్వామి విగ్రహ ప్రతిష్టాపన

ఆలయాభివృద్ధికి సీడీఎఫ్ నిధులు పది లక్షల మంజూరు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-లింగాలఘనపురం

స్వయంభూ బండగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కోసం సిడిఎఫ్ నిధులు పది లక్షల రూపాయల మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శుక్రవారం బండగుట్ట శ్రీ లక్ష్మినరసింహా స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వారి కరుణాకటాక్షాలతో బండ్లగూడెం ప్రజలు, మండల ప్రజలు, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని సుఖ సంతోషాలతో, శాంతి సమాధానంతో ఉండాలని పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ లక్ష్మీనరసింహస్వామి వారికి మొక్కుకున్నానని తెలిపారు.దేవాలయ అభివృద్ధిలో భాగంగారోడ్డు సదుపాయం కల్పనకు సిడిఎఫ్ నిధుల నుండి గతంలో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, దేవాలయ అభివృద్ధి విషయంలో ఆలయ కమిటీ, సర్పంచ్ కలిసివస్తే సంబంధిత పనులకు నిధులు మంజూరుచేస్తానన్నారు. ఇప్ప టికే ఈ దేవాలయంలో ధూపదీప నైవేద్యం కోసం దేవాదాయ శాఖకు లెటర్ పంపియున్నాము అది త్వరగా అయ్యేటట్టుగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసి త్వరగా అయ్యేటట్టు చూస్తానని తెలిపారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కాటం విజయకుమార్ స్వామి, విజయమనోహర్, శ్రీపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగేందర్, భాగ్యలక్ష్మి, విష్ణు,మధు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

జెడ్పీ చైర్మన్ కోరం హామీ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో పలు కారణాలతో బాధపడుతున్న పలువురిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ గంధంపల్లి గ్రామానికి చెందిన మాచర్ల వెంకటేశ్వర్లు సతీమణి క్యాన్సర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స నిర్వహించుకుని కోలుకుంటున్న తరుణంలో కుమార్తె చందనకు అకస్మాత్తుగా కంటి చూపు కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండగా విషయం తెలుసుకోని వారిని పరామర్శించి, హైదరాబాద్‌లోని ప్రముఖ వైద్యశాలలోని వైద్యుడితో చరవాణిలో మాట్లాడిన అనంతరం కంటిచూపుకు సంభందిత పూర్తి బాధ్యత తనదేనని, హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన వికలాంగురాలు పగిళ్ళ రాణికి అంగవైకల్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, మూడు చక్రాల వాహనం కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్న అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని విన్నవించగా, సంభందిత శాఖా అధికారితో మాట్లాడి త్వరితగతిన సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటేశ్వర్లు, రమణ, రమేష్, లక్ష్మణ్ రావు, కాంతారావు, నాయకులు రాసమల్ల నాగేశ్వర రావు, పోతుగంటి సుమన్, బోయిన లింగయ్య, పోతుల లింగయ్య, నుద్దునూరు లింగయ్య, భద్రయ్య సతీష్, రావూరి సతీష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



జేపీఎస్‌ల చావుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

జూనియర్ కార్యదర్శుల సంఘం డిమాండ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇప్పటికే పలువురు ఉద్యోగులు మరణించారని, తాజాగా నర్సంపేటకు చెందిన సోని అనే జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య చేసుకున్నదని, వీరందరి చావులకు మంత్రి దయాకర్ రావుతో పాటు ప్రభుత్వం బాధ్యత వహించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన దీక్షకు శుక్రవారం బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ నిర్మాల రత్నం, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్ తదితరులు సంఘీభావం తెలిపి మద్దతు పలికారు. 15 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఉద్యోగుల పట్ల అవహేళన మాట్లాడుతూ మీరు కాంట్రాక్టు ఉద్యోగులని, మీరు రెగ్యులర్ కావడానికి ఏడ నుంచి పది సంవత్సరాలైనా పట్టవచ్చు అని నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా కామెంట్స్ చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మోసగించిన విత్తన కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పించాలి

డీసీఐసీ బాధ్యునికి బాధిత రైతుల ఫిర్యాదు



నవతెలంగాణ-తొర్రూరు

మా కంపెనీ విత్తనాలు వాడితే అధిక దిగుబడి వస్తుందని చెప్పి తీరా పంటవేసాక దిగుబడి రాక నష్టపోయిన రైతులు సదరు విత్తన కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇంచార్జ్ వింజమూరు సుధాకర్‌కు నరసింహుల పేట మండల కేంద్రానికి చెందిన బాధిత రైతులు భూక్యరాజు, భూక్య శంకర్‌లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.నాసిరకం వరివిత్తనాలు తమకు అంటగట్టి మోసగించిన కంపెనీ నుంచి పరిహారం అందించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండల కేంద్రానికి చెందిన రైతులు భూక్య రాజు, భూక్య శంకర్‌లు రబీలో వరి పండించేందుకై కొన్ని మాసాల క్రితం బేర్ కంపెనీకి చెందిన వరి విత్తనాలు కొనుగోలు చేశారు. ఎకరానికి 12 క్వింటాల నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులను కంపెనీ ప్రతినిధులు నమ్మించారు. వారి మాటలు నమ్మిన ఇద్దరు రైతులు 5 ఎకరాల్లో వరి నాటు వేశారు. సాగుకై 35 వేల నుంచి 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు.పంటచేతికివచ్చే సమయంలో వారు చెప్పిన దిగుబడి కాకుండా ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వచ్చింది. ఐదు ఎకరాలకు సుమారు 70 కింటాలు రావలసిన దిగుబడి 20 కింటాలు మాత్రమే వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.మోసపూరిత ఆశ చూపి నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని, సాగు ఖర్చులు, పరిహారం కింద అందించాలని, తమను మోసగించిన బేర్ కంపెనీపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని నష్టపోయిన రూ. 4 లక్షల రూపాయల నష్టపరిహారం అందే విధంగా సహకరించాలని బాధిత రైతులు కోరారు. బేర్ కంపెనీకి నోటీసులు పంపి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని డిసిఐసి ఇన్చార్జి సుధాకర్ రైతులకు హామీ ఇచ్చారు.రైతులను మోసగిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని, నాసిరకం విత్తనాలు అంటగడితే వారికి పరిహారం చెల్లించాల్సి ఉంటుందని సుధాకర్ స్పష్టం చేశారు.

వీఆర్‌ఏల హామీలను అమలు చేయాలి



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చెరిపెల్లి మహేందర్, మారపల్లి ప్రవీణ్ కుమార్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం అసెంబ్లీ సాక్షిగా పలుమార్లు వీఆర్ఏలకు గతంలో ఇచ్చిన పేస్కేల్‌తో పాటు అర్హులైన వారికి ప్రమోషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలను అమలు చేసి వీఆర్ఏలకు న్యాయం చేయాలని అన్నారు. 2022 మే 12వ రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు 80 రోజులు నిరవధిక సమ్మె చేశామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికకు ముందు వీఆర్ఏలతో చర్చలు జరిపి వీఆర్ఏల డిమాండ్లను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించామని తెలిపారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వం వీఆర్ఏలకు హామీ ఇచ్చి ఏడాది గడిచి నప్పటికీ ఏ ఒక్క సమస్య అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమ్మెకాలం నాటి వేతనాన్ని నేటి వరకు ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల మరోమారు సమ్మె కు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపఅధ్యక్షుడు రొడ్డ నర్సింగరావు, కోశాధికారి కట్ల సుభాష్, బేబీ రమేషు, కమలాకర్, పాల్గొన్నారు.



వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి : మండల అధ్యక్షుడు వేణు కుమార్

పెద్దవంగర : దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వీఆర్ఏలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తోట వేణు కుమార్ మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ 21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. వీఆర్ఏలను పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖకు బదిలీ చేయాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అర్హతగల వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ రమేష్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం నాయకులు చన్న నాగరాజు, జలగం సతీష్, రమణబోయిన రవి, నీరటి సోమక్క, అంజయ్య, వెంకటయ్య, రామచంద్రు, శోభ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిట్యాల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం బాధితురాలు కుటుంబ సభ్యులకు చీట్యాల(రాపర్తి) మంజుల.ఆధ్వర్యంలో 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, కొలిపాక యాదలక్ష్మి, మడి పెద్ది ఉపేంద్ర, చిట్యాల సంధ్యారాణి, పొలాస శారద, గుడికందుల యాక లక్ష్మి, రాచర్ల సరిత, ఓరుగంటి అనిత, మాత్రాజు అంజమ్మ, మేడిపల్లి శారద, వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-లింగాలగణపురం

వీవోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విఓఏల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విఓఏ సంఘం అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీసం వేతనం 26వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సంఘం సభ్యులు సునీత, తహరభేగం, సరిత, నాగరాజు, పద్మ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీతో యాదవుల జీవితాల్లో వెలుగులు

మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ



నవతెలంగాణ-పెద్దవంగర

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గొల్ల, కురుమలకు ప్రభుత్వం చేపడుతున్న రెండవ విడత గొర్రెల పంపిణీ విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా యాదవుల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ చేసి వారి జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీకి అర్హులైన లబ్దిదారులు ప్రతి ఒక్కరూ డీడీలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాలలో గొర్రెల పంపిణీ ఉంటుందని, దానికి లబ్దిదారులు సన్నద్ధం కావాలని తెలిపారు. యాదవ కులస్తులు ప్రభుత్వం అందజేస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశువైద్యాధికారి రాజశేఖర్ లబ్దిదారుల సందేహాలకు సమాధానం ఇచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్నాయకులు శ్రీరామ్‌సుధీర్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, యాదవ నాయకులు నిమ్మల శ్రీనివాస్, కుమా రస్వామి, లింగయ్య, రాజేష్, మహేష్, పశు వైద్య సిబ్బంది ప్రభాకర్ సుమన్ పాల్గొన్నారు.

జనగామ డిగ్రీ కళాశాలల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా పరిధిలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల నూతన కార్యవర్గాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఏలూరి మల్లికార్జున రెడ్డి (ప్రిన్సిపల్ ఏకశిల డిగ్రీ కళాశాల), ఉపాధ్యక్షులుగా బుక్కరాజు (డైరెక్టర్ గాయత్రి డిగ్రీ కళాశాల), జనరల్ సెక్రెటరీగా రాజు కెంగర్ల (ప్రిన్సిపాల్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల), జాయింట్ సెక్రెటరీగా యాదండ్ల పరశురాములు (డైరెక్టర్ సాహితి డిగ్రీ కళాశాల), కోశాధికారిగా కొండేటి రాజిరెడ్డి (ప్రిన్సిపల్ అరబిందో డిగ్రీ కళాశాల), ఈసీ మెంబర్లుగా ఉపేందర్, నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా దరిపల్లి శివకుమార్ (ప్రిన్సిపాల్ సాహితి డిగ్రీ కళాశాల) వారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కళాశాల యాజమాన్యం సభ్యులు నాగరాజు, నరసయ్య, జీవన్ కూమార్, పరమేశ్వర్ తదితరులు అభినందనలు తెలిపారు.





యాకూబ్ కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన యాకోబు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే బానోత్‌శంకర్‌నాయక్ అన్నారు.మహబూబాబాద్ మండలం కొమ్ముగూడెం గ్రామంలో యాకూబ్ మృతదేహాన్ని ఎమ్మెల్యే శంకర్ నాయక్ మానుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించారు. కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

తమ్మడపల్లి గ్రామం నుండి బీజేపీలోకి పలువురు చేరిక



నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు జిల్లా ఆరుట్ల దశ్మంత్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, బిజెపి జనగామ జిల్లా కార్యాలయంలో స్వర్గీయమాజీ ఎమ్మెల్యే బొజ్జపల్లి రాజయ్య తనయుడు బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ సారధ్యంలో జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశ్మంత్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీలో చేరిన వారిలో అన్నెపు రామస్వామి, కూరపాటి ఎల్లయ్య, అన్నెపు శ్రీను, పంది బోయిన సతీష్, గుండె బోయిన సురేష్, పంది బోయిన రాజు, పందిబోయిన ఎల్లయ్య తదితరులు ఉన్నారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను, ప్రజా సమస్యలను పట్టించుకోకుండావారి ఇష్టంవచ్చినట్లుగా వ్యవహారిస్తున్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రెండు నుంచి మూడు కిలోల తరుగు పేరిట రైతులను నిలువుదోపిడీ వాస్తవం కాదా..? తాలు పేరుతో రైతులను మిల్లర్లు నిలువు దోపిడి చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇంత చోద్యం జరుగుతున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు కనబడడం లేదా..? కంటి వెలుగు పరీక్ష చేయించుకోండి ఎమ్మెల్యే రాజయ్య బిఆర్ఎస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు మన నియోజకవర్గంలో ఎంతమందికి ఇచ్చావో నువ్వు లెక్క చెప్పాలి..? ఎమ్మెల్యే రాజయ్య దళిత బంధు పేరిట నువ్వు రెండు లక్షలు వరుసలు చేసింది..? వాస్తవ కాదా..? ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, జఫర్‌ఘడ్ మండల అధ్యక్షులు తౌటి సురేష్ గౌడ్, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ వలిపాషా, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు శానబోయిన మహిపాల్, మండల ఉపాధ్యక్షులు అబ్బర బోయిన యక స్వామి, మోర్చా మండల అధ్యక్షులు పందిబోయిన యాదగిరి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మారేపల్లి రవి, దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, శక్తి కేంద్రం ఇంచార్జి పంది బోయిన రాజు, యువ మోర్చ జనగామ అధ్యక్షులు ఆకుల క్రాంతి కుమార్, ముక్కెర శ్రావణ్ ఉన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహిస్తాం


ఎంపీపీ ఈదురు రాజేశ్వరీ ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

సీఎం క్రీడా పోటీలను మండలంలో ఘనంగా నిర్వహిస్తామని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రీడా ఏర్పాట్లను తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్సై రాజు కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మైదానాలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి యువతీ, యువకులు క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా అవసరమైన ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కాగా ఈ నెల 15, 16, 17 తేదీల్లో సీఎం క్రీడా పోటీలు జరుగనున్నాయి. 2018-19 ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు మంజూరైన కుట్టు మిషన్లను త్వరలో మంత్రి దయాకర్ రావు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, మండల బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం సుదీర్, పీఆర్ ఏఈ అశోక్, ఎంపీఓ సత్యనారాయణ, నోడల్ హెచ్ఎం అల్లందాసు బిక్షపతి, కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, సీసీ సుధాకర్, పీఈటీ గీత, పంచాయతీ కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-గార్ల

అకాలంలో కురిసిన వడగండ్ల వర్షం, గాలి దుమారంకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయిన వారికి పక్క గృహాలు మంజూరు చేయాలని,తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారు వీరన్నకు శుక్రవారం వినతి పత్రం అందించారు. గాలి దుమారం కారణంగా ఆంగోతండా గ్రామానికి చెందిన అంగోత్ భీమ్లా, ఆంగోత్ వాణిలకు చెందిన రేకుల ఇల్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని, శేరిపురం, నగరం, బాలాజీ తండా, మర్రిగూడెం గ్రామాలతో పాటు ఇంకా అనేక గ్రామాల్లో కల్లాల్లో ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసి పోయాయన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నేల రాలిన మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో ఏఐకేఎంఎస్ మండల ఉపాధ్యక్షులు మాలోత్ మానియా,నాయకులు భీముడు, భీమ్లా, సురేష్, నరేష్, జగన్ ఉన్నారు.

సీబీఎస్ఈ ఫలితాలలో ఏకశిల విద్యాసంస్థల జోరు

ఏకశిల విద్యాసంస్థల ఇంట సీబీఎస్ఈ ఫలితాల పంట

కొనసాగుతున్న ఏకశిల విద్యాసంస్థల విజయ పరంపర



నవతెలంగాణ-హసన్‌పర్తి

శుక్రవారం ప్రకటించిన సీబీఎస్ఈ-2023 ఫలితాలలో ఏకశిల విద్యార్థులు 485, 484, 483, 481 మార్కులు సాధించి ఏకశిల విద్యా సంస్థలు విజయ దుందుభి మోగించినట్లు ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఉన్నతమైన ఆలోచన, నిరంతర శ్రమ, నిర్దిష్టమైన ప్రణాళికతో, అత్యుత్తమైన బోధనతో, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం మా ఈ విజయాలకు కారణమయ్యాయని తెలిపారు. ఉపాధ్యాయులు బోధనలో అనుసరించే మార్గాలు మారుతున్న సమాజానికి అనుగుణంగా ఉండాలన్నారు. బోధనతోపాటు సజనాత్మకతను జోడించి తరగతి గదిలో ఉన్న విద్యార్థులందరినీ భాగస్వామ్యం చేయడం ద్వారానే మా విద్యార్థులు విజయతీరాలకు చేరుతున్నారని పేర్కొన్నారు. మా విద్యాసంస్థల్లో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థుల ప్రజ్ఞను వెలికి తీసి అత్యంత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో మేము ముందు వరుసలో ఉంటామన్నారు. ఈ విద్యా ఫలాలు ప్రతి విద్యార్థి ఉపయోగించుకొని ప్రయోజకులుగా మారాలని సూచించారు. ఈరోజు ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులు, విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన కె.సాయిదీక్షిత్ (485), ఏ.హర్షిత్ (484), ఎం.ఫణికీర్తన్‌రెడ్డి (483), కె.హారిక (481) మార్కులు సాధించన సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి, గౌరు సువిజా రెడ్డి, ప్రిన్సిపల్స్ ఎండి.బాబా, కే.రవికిరణ్, కె.రమేష్ రెడ్డి, సిహెచ్.దినేష్ రెడ్డి, బి.లక్ష్మణ్, కే.బిక్షపతి, జి.ఫణిమోహన్‌రావు, లవకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐఐటీ సీటు సాధించడమే లక్ష్యం : కె.సాయి దీక్షిత్



పట్టుదలతో, అత్యుత్తమైన కంటెంట్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల సహకారంతో నేను ఈ విజయం సాధించడం జరిగింది. ఐఐటీ సీటు సాధించడమే లక్ష్యంగా ఇక ముందుకు సాగుతాను.

డాక్టర్ కావాలన్నదే నా ఆశయం : ఎ.హర్షిత్



చక్కని వాతావరణం, మంచి ఉపాధ్యాయ బందం, క్రమశిక్షణాయుతమైన ప్రణాళికతోనే ఈ విజయం సాధించా. ఇంటర్‌లో బైపీసీ తీసుకొని ఎంబీబీఎస్ సీట్ సాధించడమే లక్ష్యం.

అంతరిక్ష శాస్త్రవేత్త అవడమే లక్ష్యం : ఎం.ఫణికీర్తన్‌రెడ్డి



క్రమశిక్షణ నిర్దిష్టమైన ప్రణాళిక, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సహకారం నావిజయానికి కారణం ఆస్ట్రోనాట్ అవడమే నాలక్ష్యం. ఇందుకు గాను మా పాఠశాలలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎంతో దోహద పడింది. కొత్త ఆలోచనలకు పునాది వేసింది.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో నూతన అపోలో డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఉదయం వేకువ జామునే గంట పాటు వ్యాయామం చేస్తే రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు. అనారోగ్యానికి గురైనప్పుడు సరైన డయాగ్నసిస్ చేసుకొని సంబంధిత వైద్యుడి సలహా మేరకు మందులు వాడితే ఎటువంటి ప్రమాదానికి గురికావాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, నరెడ్ల శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ వీసం సురెందర్‌రెడ్డి, నాయకులు పిట్టల కుమారస్వామి, యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, స్థానిక స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

దేవాన్షికకు రిటైర్డ్ సీపీ కేఆర్ నాగరాజు ఆశీస్సులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రానికి చెందిన డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్ మనుమరాలు దేవాన్షిక జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిజామాబాద్ రిటైర్డ్ సీపీ కేఆర్.నాగరాజు హాజరై బేబీ దేవాన్షికను ఆశీర్వదించారు. బుద్ధుడి మార్గంలో పయనించి భవిష్యత్తులో ఉన్నతస్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ మార్గద ర్శకంలో మన జీవితాలను మరింత అందంగా తీర్చిదిద్దుకొని సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఎస్సీ స్టడీసర్కిల్ డైరెక్టర్ ఆచార్య ఎర్రగట్టుస్వామి, ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ రామ్మోహన్, డీఈ దానయ్య, మెదక్ సబ్ రిజిస్ట్రార్ అన్నిమల్లె రఘుపతి, డీబీఎఫ్ నాయకులు బొర్ర సంపూర్ణ, తదితరులు ఈ జన్మదిన వేడుకలలో పాల్గొని దేవాన్షికను ఆశీర్వదించారు.

జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గత కొన్ని రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని చేపట్టిన శాంతియుత నిరసన దీక్ష శుక్రవారం నాటికి 15 రోజులు కావస్తున్నా పట్టించుకోక పోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని వెంటనే వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్, రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి, వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలిపారు.హనుమకొండ లోని ఏకశిలా పార్కు దగ్గర పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరసన దీక్ష లో పాల్గొని వారు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మొట్టమొదట ఆర్టీసి కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వీఆర్వోలు, వీఆరేఎల వారి న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని చేపట్టిన దీక్షలను సైతం బెదిరింపు చర్యలకు, ప్రలోభాలకు గురిచేసి ఇబ్బందులు పెట్టారన్నారు. ప్రస్తుతం నేడు జేపీఎస్‌లు చేపట్టిన దీక్షలనుసైతం చెడగొట్టి నియంత పాలనను ప్రజలకు గుర్తుచేశాడని వారు ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డిమాండ్లను నెరవేర్చాలని లేనిఎడల త్వరలోనే ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు చరమ గీతం పాడుతారాని గుర్తుచేశారు.

సైనిక్ స్కూల్‌కి ఎంపికైన శ్రీరత్న విద్యార్థి

నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొంద్రాయి గ్రామంలోని శ్రీరత్న విద్యాలయానికి చెందిన పస్తం మహేష్ రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో సీటు సాధించారు. శక్రవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విద్యార్థిని అభినందించి శాలువాలతో సన్మానం చేసి నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఉన్నత విద్యాభ్యాసానికి తోడ్పాటునందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందించి విద్యార్థులను తీర్చిదిద్దునందుకుగాను శ్రీరత్న పాఠశాల కరస్పాండెంట్ మచ్చిక వెంకటేశ్వర్లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మడత శ్రీనివాస్, పూజారి శ్రీనివాస్, తూర్పాటిస్వామి, సురేష్,కట్లఅశోక్ విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సీడ్ కంపెనీ స్థలాన్ని కాపాడాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పోరేషన్ పరిధి భీమారంలోని తెలంగాణ హైబ్రీడ్ సీడ్స్ ప్రొడక్షన్, సెల్స్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు ఆ కంపెనీ మేనేజర్‌ను కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సంబంధిత కంపెనీకి ఓ లేఖను అందజేశారు. భీమారంలోని తెలంగాణ హైబ్రీడ్ సీడ్స్ ప్రొడక్షన్, సేల్స్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ హన్మకొండ మండలం లష్కర్‌సింగారం శివారు సంబంధించిన సర్వే నెం.21 గల స్థలంలో కొంత మంది వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళలో కంపెనీకి సంబంధించిన ఖాళీస్థలంలో పరదాలు కట్టి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ నెం.390టి.కె పైన తెలిపిన సర్వే నెం.21లో నిర్మాణం చేపట్టబడి ఉన్న పురాతణ సొసైటీ భవనము ముందుస్థలము కరీంనగర్ రోడ్డుకు అనుకోని ఉన్న స్థలములో ఖాళీ స్థలంలో ఎవరికి సంబంధం లేని వారు వచ్చి ఖాళీ స్థలములో చుట్టూ గ్రీన్ పరదలు కట్టి రాత్రి పుట ఖాళీ స్థలములో నూతనభవనం కట్టుటకు ప్రయత్నాలు చేపడు తున్నట్లు తెలిపారు. అట్టి స్థలమును కబ్జాదారుల నుండి కాపా డి తిరిగి రైతులకు ఉపయోగకరంగా సీడ్ కంపెనీ ఏర్పాటుకు కృషి చేయాలని కంపెనీ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

క్రీడలను దిగ్విజయం చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో, గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించనున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడలను దిగ్విజయం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్‌లో శక్రవారం సీఎంకప్ మండల స్థాయి నిర్వహణ కమిటీ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించే క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈక్రీడలకు అధ్యక్షులుగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, కన్వీనర్‌గా ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, సభ్యులుగా ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, తహసిల్దార్ చలమల్ల రాజు, ఎంఈఓ రమాదేవి వ్యవహరించనున్నారు. మండల స్థాయి క్రీడలను వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని ప్రారంభిస్తారని ఎంపీపీ తెలిపారు.

పీఎంఎస్ఎస్ వైలో ఘనంగా అంతర్జాతీయ నర్స్ డే



నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ మెడికల్ కాలేజీ ఆవరణలోని పిఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో ఘనంగా అంతర్జాతీయ నర్స్ ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మోహన్‌దాస్ హాజరై కేక్ కట్ చేసి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ అనేది ఒక మంచి నోబెల్ వృత్తి అన్నారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ వీణవెంకట్, డాక్టర్ దీపక్‌రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ సుశీల, హెడ్‌నర్స్ లు మార్గరేట్, చిన్నమ్మ, హాస్పిటల్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సుమతిరెడ్డిలో ఘనంగా శ్రీతం - 2023 వేడుకలు

పాటలతో హోరెత్తించిన ప్రముఖ గాయకుడు హేమచంద్ర





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కల్చరల్ ఫెస్ట్ శ్రీథం-2023 వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రోనైట్ కార్యక్రమంలో ప్రముఖ నేపథ్య గాయకుడు వేదాల హేమచంద్ర తాన్ గాత్రముతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. విద్యార్థులు గాయకుడి గాత్రంతో గళం కలిపి నాట్యం చేస్తూ సభికులను హెూరెత్తించారు. ముందుగా రెండవ రోజు కార్యక్రమాన్ని ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రాజశ్రీ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సావనీర్ ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గాయకుడు హేమచంద్ర లైవ్ బాండ్ తో గబ్బర్ సింగ్ పాటను స్టేడియం మొత్తం పవన్ కళ్యాణ్ స్టెప్పులతో హుషారెత్తించారు. ట్రిపుల్ ఆర్ మూవీలోని దోస్త్ సాంగ్ కు బొమ్మాళి బొమ్మాళి అంటే నిన్ను వదల వదల అంటూ కళాశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా విద్యార్థుల ఫ్యాషన్ షోలో మోడ్రన్, సాంప్రదాయ దుస్తులతో ర్యాంపు వాక్ సభికులను ఆకట్టుకుంది. శుక్రవారం రాత్రి సుమతి రెడ్డి కళాశాల ప్రాంగణం విద్యార్థుల, తల్లిదండ్రుల, సిబ్బంది ఆనందోత్సాహాల మధ్య అద్యాంతం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏట వేణుగోపాలస్వామి, కన్వీనర్ వేదిక, కొకన్వీనర్ శార్వాణి, వివిధ విభాగాధిపతులు డాక్టర్ కె.మహేందర్ రెడ్డి, డాక్టర్ ఈ.సుదర్శన్, డాక్టర్ ఎన్.శ్రీవాణి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలి మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో శుక్రవారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తొర్రూరు మండల పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలను జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ, కోశాధికారి పెండెం రమేష్ ల సమక్షంలో ఎన్నికల అధికారులుగాడాక్టర్ చందా మల్లయ్య,రిటైర్డ్ తహసీల్దార్ చిలుకమారి రామచంద్రయ్య,విశ్రాంత ప్రధానోపాధ్యాయులుకూరపాటి వెంకటేశ్వర్లుల పర్యవేక్షణలో అన్ని గ్రామాల కమిటీ సభ్యుల ఏకాభిప్రాయంతో కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి పులేందర్, కోశాధికారిగా భైరి లక్ష్మినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల శంకర్, బుధారపు శ్రీనివాస్, కందగట్ల సోమశేఖర్,గడ్డం ఈశ్వర్, వనం మోహన్, చిలుకమారి భాస్కర్, పారుపల్లి శ్రావణ్, ఎనగందుల సంతోష్, అన్ని గ్రామల అధ్యక్షలు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం వసతులు ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నెల్లుట్లలో అయ్యప్ప, హనుమాన్ స్వాముల భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతుల కోసం రూము షెడ్డు నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ చిట్ల స్వరూపభూపాల్ రెడ్డి దుర్గమ్మ గుడి వద్ద భూమి పూజ చేశారు. హనుమాన్, అయ్యప్ప భక్తులు దీక్షలో ఉన్నప్పుడు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతుంటే వారి విన్నపం మేరకు వెంటనే వారికీ వసతులకు రూమ్‌లు, షెడ్ నిర్మిచడానికి ఈ రోజు కొబ్బరి కాయ కొట్టి పని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వారు వెంటనే స్పందించి పనులు ప్రారంభిచిన సర్పంచ్‌కి ధన్యవాదములు

సవ్వారి లచ్చమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని ధన్నసరి గ్రామంలో పీఏసీఎస్ దన్నసరి సొసైటీ బ్యాంక్ డైరెక్టర్, దన్నసరి గ్రామ సర్పంచ్ కొన్రెడ్డి శ్రీవాణి రవీందర్‌రెడ్డి అధ్వర్యంలో దన్నసరి గ్రామ శివారు ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సువర్ణ లక్ష్మి (సవ్వారి లచ్చామ్మ) అమ్మ వారి దేవాలయ నిర్మాణానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ దారావత్ రమాదేవి-రవీందర్ నాయక్ దంపతులు తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దన్నసరి రైతు కో ఆర్డినేటర్ వేం సంపత్ రెడ్డి ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులు చింటకుంట్ల వెంకన్న, పట్ల వెంకటమల్లు, సుంచు సూరయ్య, లింగాల శ్రీనివాస్, చింతకుంట్ల రవీందర్,పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్యులను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణంలో కంటి వెలుగు క్యాంపులో లక్ష్యాలను పూర్తిచేసిన వైద్యులను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శుక్రవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని జనగామ పట్టణంలో రెండు క్యాంపుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 74 రోజుల్లో 30 వార్డుల లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసిన క్యాంపు డాక్టర్లను, సంబంధిత సిబ్బందిని ఆయన సత్కరించారు. 30 వార్డ్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ సహకారంతో వార్డులోని అందరికీ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి పరీక్షలు చేసి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, వార్డు సభ్యులు శ్రీనివాస్, డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక మరుగుదొడ్లు నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని ఏనబావి గ్రామ పంచాయతీ సమీపంలోకడియం శ్రీహరి ఆదేశాల ప్రకారం పిట్టలోని గూడెంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మాణం కొరకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో రాంరెడ్డి, సర్పంచ్ చిన్న యాదమ్మ,ఉప సర్పంచ్ సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ధాన్యం కొనుగోల వేగవంతం చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని మంత్రి నిరంజన్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సజావుగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతుల కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తున్నదని రైతులు రాజు కావాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని తెలంగాణలో తప్ప దేశంలో ధాన్యం కొనుగోలు ఎక్కడా లేదన్నారు. రైతులతో మాట్లాడిన మంత్రులు సమస్యలను తెలుసుకున్నారు. అకాల వర్షాల వల్ల మొక్కజొన్న వరి పంటలు దెబ్బతిన్నాయని రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ధాన్యం రవాణాకు లారీలను త్వరగా పంపించాలని అధికారులకు సూచించారు.

ఉచిత కుట్టు శిక్షణను రాష్ట్రమంతా చేయాలి...



అలాగే గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాన్ని మంత్రులు పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న మహిళలతో మాట్లాడారు. నిర్ణీతకాలంలో అన్ని రకాల కుట్టు శిక్షణను అందుతున్నాయని మహిళల కుట్టు శిక్షణ ద్వారా తమకు మనోధైర్యం పెరిగిందని మహిళలు మంత్రులకు వివరించారు. మహిళలు స్వతంత్రంగా బతకగలమన్న నమ్మకాన్ని పెంచిందని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి ద్వారా తమకు శిక్షణతో పాటు వరంగల్లో ఏర్పాటు చేసిన మెగా టెక్స్టైల్స్ పార్కులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని మహిళలు ఆశాభావం వ్యక్తం చేశారు. కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయనున్నందున తమకు మరింత ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మహిళలు అన్నారు. రష్ట్వవ్యాప్తం చేస్తే బాగుంటుందని సీఎం కేసీఆర్ ఆలోచన విధానానికి సరిపోయే పథకం అని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఉచిత కుటుంబ శిక్షణను చేపట్టిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ఒక విజన్‌తో పని చేస్తున్నారు

మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ - మండలంలో బైక్ ర్యాలీ







నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా చేయడానికి సీఎం కేసీఆర్ ఓ విజన్‌తో పని చేస్తున్నారని ఇల్లందు ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మండపంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షలు వైస్ ఎంపీపీ తాత గణేష్ ఆధ్వర్యంలో జరిగిన బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రి రాష్ట్ర నాయకులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది. ఈ సమ్మేళనానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మండలం అంతా గులాబీ మయంగా మారింది.మండలంలోని కొత్తపేట నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంకు చేరుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగాఎమ్మెల్యే హరిప్రియ పాల్గొని మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వం రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ప్రజల అండదండలు ఉన్నంతకాలం సీఎంను ఎవరూ ఏం చేయలేరన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఉత్తరాలు రాస్తున్న వీవోఏలు



నవతెలంగాణ-నెల్లికుదురు

అయ్యా కేసీఆర్ కనికరించండి అంటూ విఓఏలు ఉత్తరాలు రాసే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివోఎల సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు హనుమంతు కోరినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని వివోఏల సమ్మె శుక్రవారం నాటికి 26వ రోజు చీలిన సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉత్తరాలు రాస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యా కేసీఆర్ మా సమస్యలు పరిష్కరించాలని నీకు ఉత్తరాల ద్వారా మా బాధను కష్టాన్ని తెలుపుకుంటున్నామన్నారు. మేము విరవధిక సమ్మె మొదలుపెట్టి ఈరోజు శుక్రవారం నాటికి 26 రోజులుగా నిర్వాదిక నిర్వహిస్తున్నామని ఆయనప్పటికీ మమ్మల్ని గుర్తించకపోవడం బాధాకరమన్నారు. మీరు తలచుకుంటే పనైనా చేయగలుగుతున్నారని అందులో ఇది చిన్నదే అని మమ్మల్ని కనికరించండి అని కోరుతున్నామన్నారు. మీరు ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని అమలు పరచటంలో గ్రామస్థాయిలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ గుర్తించకపోవడం బాధాకరమని తెలిపారు. మేము కోరేది చిన్న కోరిక అని అది మమ్ములను సర్ఫ్ ఉద్యోగులుగా ప్రకటించి మాకు ఐడీ కార్డు ఇచ్చి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ ఎవరి ఒత్తిడి లేకుండా నేరుగా వివో ఎలా వ్యక్తిగత అకౌంట్లు సమాన పనికి సమాన వేతనం లెక్క ప్రకారం 26 వేల రూపాయలను జమ చేయాలన్నారు. గ్రామస్థాయిలో గ్రామ అభివృద్ధికోసం మహిళల గ్రూపులు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పిస్తూ వారికి లోన్లు ఇప్పిస్తూ తిరిగి వారిచే మల్లి కట్టిస్తూ వారికి సంబంధించిన రికార్డులన్నీ నెలవారీగా మేమే రాస్తూ పెండింగ్లో ఉన్న బకాయిలను వారిచే రికవరీ చేపిస్తూ గ్రామస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. మీరు ఇచ్చేవేతనంతో మా భార్య పిల్లలను పోషించుటకు ఇబ్బందిగా ఏర్పడుతుందని మమ్ములను ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధిక, హైమా, లక్ష్మి, విజయలక్ష్మి, మంజుల, ఆదిలక్ష్మి, ఉమా, నసీహత్ బేగం, ఉష, బిరు యాకయ్య, రాము, శ్రీను, రమేష్, ఉపేందర్, శ్వేత, స్వప్న, యాకమ్మ కవిత సరిత తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరు కల్లా పనులు పూర్తి చేయాలి

మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలో మొదటి విడత మన ఊరు మనబడి కార్యక్రమానికి ఎంపికైన పాఠశాలల్లో ఈ నెలాఖరికల్లా పనులు పూర్తవ్వాలని మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోశుక్రవారం మనఊరు మనబడి కార్యక్రమంపై మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఈజీఎస్ పనులు ప్రారంభం కానటువంటి మునిగలవీడు చిన్నముప్పారం, జామతండా ప్రాథమిక పాఠశాలలు నరసింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాల, రాజుల కొత్తపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్లు ఆయా గ్రామాల సర్పంచులతో పాఠశాలల వారికి సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు పనులు ఎందుకు ప్రారంభించలేదు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో మన ఊరు మనబడి అభివృద్ధి పనులు జరుగుతున్న వాటిపై స్థానిక ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము ఎంపీఓ పార్థసారథి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ఎస్ఎంసి చైర్మన్లు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కాపురి సుధాకర్ సిఆర్పి ధరావత రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు వేసవి సమయాన్ని వృథా చేయకుండా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కొంద్ర మణికంఠ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం మల్లంపల్లి గ్రామానికి చెందిన సంపతి రవికుమార్ మతుడి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ డైరెక్టర్ చింతం వెంకన్న, ఒగ్గు కళాకారుడు స్థానిక మల్లేశం, స్థానికులు బెల్లపూరి యాకయ్య, చింతం మణి, అత్తి సోమయ్య, తంగేళ్ళపల్లి ధర్మరాజు, హరిష్,శిరంశెట్టి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం మతురాలి కుటుంబ సభ్యులకు చీట్యాల(రాపర్తి) మంజుల.ఆధ్వర్యంలో 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, కొలిపాక యాదలక్ష్మి, మడిపెద్ది ఉపేంద్ర, చిట్యాల సంధ్యారాణి, పొలాస శారద, గుడికందుల యాక లక్ష్మి, రాచర్ల సరిత, ఓరుగంటి అనిత, మాట్రాజు అంజమ్మ మేడిపల్లి శారద, వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల మండల కేంద్రంలో మతి చెందిన కోలా భద్రమ్మ కుటుంబానికి 5000 ఆర్థిక సహాయాన్ని అందించినట్లు టిఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు అందించినట్లు వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్ తెలిపారు. మండల కేంద్రంలోని మృతి చెందిన కోల భద్రమ్మ కుటుంబ సభ్యులకు వారి సొంత డబ్బులను ఐదు వేలు ఇచ్చే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న పులి రామచంద్రు గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఎంతోమంది పేద కుటుంబ సభ్యులు మరణించిన వ్యక్తులకు ఒక కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారని అన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు కూడా విద్యాబివృద్ధి కోసం కొంత డబ్బును ఇచ్చారని గుర్తు చేశారు. స్థానిక విశ్రాంతి భవనం పిచ్చి చెట్లతో నిండి ఉన్న సందర్భంలో ఎవరు స్పందించకపోతే తన సొంత డబ్బులతో డోజర్ సహాయంతో చెత్తను తొలగించి విశ్రాంతిభవనంను శుభ్రం చేశారని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తాను సొంత డబ్బులు ఇచ్చి కృషి చేయడం గ్రామ ప్రజల అదృష్టమని అన్నారు. ప్రతి వ్యక్తి సేవ చేయడం అదష్టంగా భావించాలని భావించాలని అన్నారు. మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటూ ఎంతో మందికి ప్రతి కుటుంబానికి 5000 అందించాలని అలా అందించడం ఆయన కర్తవ్యంగా భావిస్తున్నారని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి ఈ గ్రామంలో ఉండి ఆదుకోవడం గ్రామ ప్రజల అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి హేచ్ అశ్విన్, మస్కపురి జన్నయ్య,రమేషు, కోల సోమయ్య బొల్లం వెంకన్న, పులి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.